# విశాల భారతి

తెలుగు దినపత్రిక

22-01-2026

www.vishalabharati.com
epaper.vishalabharati.com

గురువారం, హైదరాబాద్ సంపుటి:4 సంచిక: 21








# బీఆర్ఎస్‌లో సిట్ చిచ్చు!

## ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ రోజుకో మలుపు

- అధికార పార్టీకి చెందిన కీలక వ్యక్తుల ఫోన్లు ట్యాప్
- హరీష్ రావును సిట్ ఎనిమిది గంటల పాటు విచారించింది
- విచారణ అనంతరం వెలువడుతున్న లీకులపై చర్చ
- విచారణలో హరీష్ రావు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారట
- తన ఫోన్ ట్యాపింగ్‌కు గురైందని తెలియడంతో ఆశ్చర్యం వ్యక్తం

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ రోజుకో మలుపు తిరుగుతూ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో భాగంగా ప్రత్యర్థి పార్టీల నేతల ఫోన్లే కాకుండా అధికార పార్టీకి చెందిన కీలక వ్యక్తుల ఫోన్లు కూడా ట్యాపింగ్ అయ్యాయన్న ప్రచారం ఇప్పుడు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. తాజాగా మాజీ మంత్రి హరీష్ రావును సిట్ అధికారులు సుదీర్ఘంగా ఎనిమిది గంటల పాటు విచారించడం, ఆ విచారణ అనంతరం వెలువడుతున్న లీకులు అటు పార్టీ వర్గాల్లోనూ ఇటు సామాన్య ప్రజల్లోనూ విపరీతమైన ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. రాజకీయంగా ఎంతో అనుభవం ఉండి బీఆర్ఎస్ పార్టీలో కీలక భూమిక పోషించే హరీష్ రావు వంటి నేత విచారణకు హాజరుకావడం ఒక ఎత్తయితే, ఆ విచారణలో సిట్ అధికారులు వెల్లడించారని చెబుతున్న విషయాలు పార్టీ అంతర్గత వ్యవహారాలపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తున్నాయి. సిట్ విచారణ ముగిసిన వెంటనే హరీష్ రావు మీడియా ముందుకు వచ్చి అధికారుల తీరుపై మండిపడటం రాజకీయ వేడిని పెంచింది. విచారణ పారదర్శకంగా జరగలేదని, కావాలనే కొందరు అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని ఆయన ఆరోపించారు. అయితే దీనికి ప్రతిస్పందనగా సిట్ అధికారులు విడుదల చేసిన ప్రకటనలో అవాస్తవాలను నమ్మవద్దని


మిగతా 3లో..




## 'తండ్రీకొడుకులను విచారించే దమ్ముందా'

- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సంచలనంగా మారింది
- బండి సంజయ్ సైతం ఈ వ్యవహారంపై స్పందించారు
- చిన్న అధికారులను విచారించడం ఏంటని నిలదీశారు
- ఒక్క కీలక నేతను ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు
- విచారణ వెనుక ఏదో రహస్య ఒప్పందం ఉందని అన్నారు
- ఫోన్ ట్యాపింగ్ విచారణలో పారదర్శకత లేదని పేర్కొన్నారు


02


# తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

- పెట్టుబడులే ధ్యేయంగా సీఎం రేవంత్ దావోస్ పర్యటన
- సర్గడ్ సంస్థతో ప్రభుత్వం చారిత్రాత్మక ఒప్పందం
- ఐదేళ్ల కాల పరిమితిలో రూ.వెయ్యి కోట్ల పెట్టుబడులు
- వరంగల్ లేదా ఆదిలాబాద్ జిల్లాల్లో ఎంఆర్ఓ యూనిట్
- కాలిఫోర్నియాకు చెందిన బ్లైజ్ కంపెనీతో కూడా ఎంవోయూ
- ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ రంగాలు సరికొత్త ఉత్తేజం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వ బృందం స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సు 2026లో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరిస్తోంది. రాష్ట్ర పారిశ్రామిక పురోగతిని ప్రపంచ స్థాయికి చేర్చడమే లక్ష్యంగా పెట్టుకున్న ఈ బృందం పర్యటన ప్రారంభంలోనే అనేక కీలక విజయాలను నమోదు చేసింది. అమెరికాకు చెందిన ప్రముఖ సర్గడ్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మకమైన అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆ సంస్థ సీఈఓ నేరుగా చర్చలు జరిపారు. ఈ చర్చల ఫలితంగా తెలంగాణలో మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు సర్గడ్ సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. రాబోయే మూడు నుంచి ఐదేళ్ల కాల పరిమితిలో సుమారు వెయ్యి కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుంది. ఈ భారీ ఎంఆర్ఓ యూనిట్‌ను వరంగల్ లేదా ఆదిలాబాద్ జిల్లాల్లో స్థాపించేందుకు ప్రాథమికంగా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. విమానయాన రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు ఈ ప్రాజెక్టు ఎంతో కీలకంగా మారుతుంది. ఏరోస్పేస్ రంగంలో రాష్ట్రానికి


మిగతా 2లో..




# ట్యాపింగ్ డ్రామాలు

- రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి
- ప్రభుత్వంపై కవిత తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు
- బీసీ రిజర్వేషన్ల అంశాన్ని పక్కదారిపట్టిస్తున్నారు
- ఫోన్ ట్యాపింగ్ డ్రామాలకు తెరలేపిందన్నారు
- బీఆర్ఎస్ ఎందుకు మౌనంగా ఉంటుందో అర్థం కావడం లేదు
- కులగణన ప్రక్రియపై కవిత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు


02


# సర్పంచ్ ఎన్నికల జోష్‌ను కొనసాగిద్దాం

- మంత్రి ఉత్తమ్ పార్టీ శ్రేణుల్లో సరికొత్త జోష్ నింపే ప్రయత్నం
- మున్సిపల్ ఎన్నికలు పార్టీకి అత్యంత ప్రతిష్ఠాత్మకమని వెల్లడి
- విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని దిశానిర్దేశం
- మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించాలన్నారు
- మున్సిపల్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలని మంత్రి ఆకాంక్షించారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాబోయే మున్సిపల్ ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాల్లో ఒక్కసారిగా వేడి పెరిగింది. ఈ కీలక సమయంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో సరికొత్త జోష్ నింపే ప్రయత్నం చేశారు. మున్సిపల్ ఎన్నికలు పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకమని, వీటిని కేవలం ఒక సాధారణ ప్రక్రియగా చూడకుండా విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా స్థాయి కాంగ్రెస్ నాయకులతో ప్రత్యేకంగా సమావేశమైన మంత్రి, ఎన్నికల వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించడమే కాకుండా కార్యకర్తలు అనుసరించాల్సిన


మిగతా 4లో..




## ఫోన్ ట్యాపింగ్ ఆధారాలు లేవు



- మున్సిపల్ ఎన్నికల వేడి ఒక్కసారిగా పెరిగింది
- బీఆర్ఆర్ విజయం ఖాయమని కేటీఆర్ ధీమా వ్యక్తం
- ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు
- ఈ ఎన్నికల్లో ప్రచారం చేయాల్సిన అవసరం లేదన్నారు
- శివరాత్రి లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని అన్నారు
- కాంగ్రెస్ వైఫల్యాలే తమ గెలుపుకు పునాది అవుతాయన్నారు


03


# సింగరేణి అక్రమాలపై సీబీఐ విచారణ

- సింగరేణి కాలరీస్ సంస్థ చుట్టూ అవినీతి ఆరోపణలు
- తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తున్నాయి
- అక్రమాలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు
- సింగరేణిపై సీబీఐ విచారణ జరిపించేందుకు సిద్ధమని అన్నారు
- నైని బొగ్గు గని టెండర్లపై వాస్తవాలు తెలియాలన్నారు
- సింగరేణిని రాజకీయాల కోసం వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

సింగరేణి కాలరీస్ సంస్థ చుట్టూ అలుముకున్న అవినీతి ఆరోపణలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ హయాంలో జరిగినట్లుగా చెప్తున్న అక్రమాలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ వేదికగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో జరిగిన ప్రతి వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించేందుకు కేంద్రం పూర్తి సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఒడిశాలోని నైని బొగ్గు గని టెండర్ల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని వస్తున్న ఆరోపణలు వాస్తవాలను వెలికితీయాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ నేతలు నైని గని గురించి చేస్తున్న విమర్శలను కిషన్ రెడ్డి తిప్పికొట్టారు. గత ప్రభుత్వ హయాంలో తాడిచర్ల గనిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టిన వైనంపై ఆ పార్టీ నేతలు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆయన నిలదీశారు. గత పదేళ్ల కాలంలో సింగరేణి సంస్థను కేవలం రాజకీయ అవసరాల కోసం వాడుకున్నారని ఆయన మండిపడ్డారు. సంస్థ ఆర్థిక పునాదులను దెబ్బతీసే విధంగా తీసుకున్న నిర్ణయాల వల్ల కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జరిగిన ప్రతి తప్పుపై సమగ్ర విచారణ జరగాల్సిందేనని ఆయన నొక్కి చెప్పారు.


మిగతా 2లో..


## ఏసీబీ గాలం.. రూ.100 కోట్ల తిమింగలం

- డిప్యూటీ కలెక్టర్ వెంకట్‌రెడ్డి ఇంట్లో ముగిసిన ఏసీబీ సోదాలు
- ఉదయం నుంచి హైదరాబాద్, నల్గొండ, మిర్యాలగూడలో ఏసీబీ సోదాలు
- రూ.100 కోట్ల వరకు అక్రమాస్తులను గుర్తించిన ఏసీబీ
- భారీగా నగదు స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు
- అక్రమ ఆస్తుల చిట్టా చూసి సామాన్య ప్రజలు ఆశ్చర్యపోతున్నారు


03

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు



**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నిజామాబాద్, విశాలభారతి:** జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు త్వరలో షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని బుధవారం నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, కామారెడ్డి తదితర జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దృష్టికి తెచ్చారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 729 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. వీటి వివరాలను ఇప్పటికే టీ.పోల్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల విషయమై వచ్చిన అభ్యంతరాలను నిశితంగా పరిశీలిస్తూ పరిష్కరించడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమిస్తూ, వారికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉందని, షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా నిఘాను ఉంచేందుకు వీలుగా ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ టీంలను నియమిస్తున్నామని అన్నారు. బ్యాలెట్ బాక్సులు, సామాగ్రి, బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ కు అవసరమైన ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో తగిన సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జోనల్ అధికారులను నియమించేలా ఇప్పటికే సిబ్బందిని గుర్తించడం జరిగిందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ ల కోసం అవసరమైన ఏర్పాట్లు చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దృష్టికి తెచ్చారు. కాగా, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా ఎన్నికలను సాఫీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

**మొదటిపేజీ తరువాయి**

ఉన్న అవకాశాలను ఈ పెట్టుబడి మరింతగా మెరుగుపరుస్తుంది. స్థానిక యువతకు ఈ రంగంలో విస్తృతమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ద్వితీయ శ్రేణి నగరాల్లో ఇలాంటి భారీ పరిశ్రమలు రావడం వల్ల ఆయా ప్రాంతాల ఆర్థిక రూపురేఖలు మారిపోయే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు కాలిఫోర్నియాకు చెందిన బ్లైజ్ కంపెనీతో కూడా తెలంగాణ ప్రభుత్వం కీలక ఎంవోయూ కుదుర్చుకుంది. ఈ సంస్థ సీఈఓ దినాకర్ మునగాల ముఖ్యమంత్రితో భేటీ అయి కృత్రిమ మేధస్సు రంగంలో చేపట్టాల్సిన పైలట్ ప్రాజెక్టుల గురించి చర్చించారు. ఆరోగ్య రంగం, ఉత్పాదక రంగం, ఇంధన రంగాల్లో ఏఐ వినియోగాన్ని పెంపొందించడంపై ప్రధానంగా దృష్టి సారించారు. బ్లైజ్ సంస్థ తక్కువ విద్యుత్ వినియోగంతో పనిచేసే ఏఐ హార్డ్‌వేర్ తయారీలో విశేష గుర్తింపు పొందింది. ఈ భాగస్వామ్యం ద్వారా హైదరాబాద్‌లోని రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని భారీగా విస్తరించాలని ఆ సంస్థ నిర్ణయించింది.

ఈ నిర్ణయం వల్ల తెలంగాణలో ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్ రంగాలు సరికొత్త ఉత్తేజాన్ని పొందుతాయి. తెలంగాణను గ్లోబల్ ఏఐ డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దడమే తన ప్రభుత్వ ఆశయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కూడా తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం కానుందని వెల్లడించడం ఈ దిశగా పడుతున్న గట్టి ముందడుగుగా పరిగణించవచ్చు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాన్యులకు చేరువ చేయడంలో ఈ పరిశోధన కేంద్రం ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఆధునిక సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో హైదరాబాద్ నగరం తన ప్రాభవాన్ని మరింతగా చాటుకోవడానికి ఈ ఒప్పందం పునాదిగా మారుతుంది.

పరిశ్రమల స్థాపనలో భాగంగా రష్మి గ్రూప్‌తో కుదిరిన ఒప్పందం తెలంగాణ పారిశ్రామిక చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుంది. సుమారు పన్నెండున్నర వేల కోట్ల రూపాయల భారీ పెట్టుబడితో రాష్ట్రంలో అత్యాధునిక స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కాబోతోంది. దీని ద్వారా దాదాపు పన్నెండు వేల మందికి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఉపాధి లభిస్తుంది. రష్మి గ్రూప్ అంతర్జాతీయంగా డక్టైల్ ఐరన్ పైపుల తయారీలో విశిష్టస్థానాన్ని కలిగి ఉంది. ఆసియా, యూరప్ వంటి ఖండాల్లో విస్తృత కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈ సంస్థ తెలంగాణకు రావడం శుభపరిణామం. గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్ పద్ధతుల్లో ఈ ప్లాంట్‌ను నిర్మించేందుకు ఇరు వర్గాలు అంగీకారానికి వచ్చాయి.



రాష్ట్ర ప్రభుత్వం ఈ భారీ ప్రాజెక్టుకు అవసరమైన అన్ని రకాల అనుమతులను వేగంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చింది. బొగ్గు లింకేజీలు కల్పించడంతో పాటు పర్యావరణ హితమైన ఉత్పత్తి విధానాలకు ప్రాధాన్యత ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. సర్క్యులర్ ఎకానమీ సూత్రాలను పాటిస్తూ ఈ కర్మాగారాన్ని నిర్వహించడం వల్ల పర్యావరణానికి ముప్పు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. భారీ పరిశ్రమల రాకతో రాష్ట్ర జీఎస్డీపీ గణనీయంగా పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా ఉక్కు రంగంలో స్వయం సమృద్ధి సాధించడానికి తెలంగాణకు ఈ ఒప్పందం ఎంతగానో దోహదపడుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనవరి 20 నుంచి 23 వరకు దావోస్ వేదికగా జరిగే వివిధ చర్చా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ పర్యటనకు ముందు ఆయన మేడారంలోని సమ్మక్కసారలమ్మ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వన దేవతల ఆశీస్సులు తీసుకున్న తర్వాతే ఆయన స్విట్జర్లాండ్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. జ్యూరిచ్ విమానాశ్రయంలో ముఖ్యమంత్రికి అక్కడి తెలుగు వారు, తెలంగాణ డయాస్పోరా సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. విదేశాల్లో ఉన్న తెలంగాణ బిడ్డలు ముఖ్యమంత్రి పర్యటన పట్ల ఎంతో ఉత్సాహాన్ని కనబరిచారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన వారిని కోరారు.

ముఖ్యమంత్రి వెంట మంత్రులు డి. శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డితో కూడిన ఉన్నత స్థాయి బృందం ఉంది. అధికారుల బృందంలో స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు జయేశ్ రంజన్, సంజయ్ కుమార్‌తో పాటు అజిత్ రెడ్డి కూడా ఉన్నారు. వీరంతా వివిధ దేశాల ప్రతినిధులతో సమావేశమై తెలంగాణలోని పెట్టుబడి అవకాశాలను వివరిస్తున్నారు. ప్రతిష్ఠాత్మకమైన 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను ప్రపంచ వేదికపై ప్రదర్శించడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశం. వచ్చే రెండు దశాబ్దాల్లో తెలంగాణను అన్ని రంగాల్లో నంబర్ వన్ రాష్ట్రంగా నిలపాలన్న సంకల్పం ఈ ప్రణాళికలో కనిపిస్తోంది.

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న దిగ్గజ సంస్థల సీఈఓలను కలిసి రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంలో ఈ బృందం సఫలమవుతోంది. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు నైపుణ్యం కలిగిన మానవ వనరులు మన రాష్ట్రంలో అందుబాటులో ఉన్నాయని బృందం స్పష్టం చేస్తోంది. విదేశీ కంపెనీలు తమ వ్యాపారాలను విస్తరించడానికి తెలంగాణ అత్యంత అనువైన ప్రదేశమని ముఖ్యమంత్రి వివరిస్తున్నారు. పారదర్శకమైన పారిశ్రామిక విధానాలు, వేగవంతమైన అనుమతుల ప్రక్రియ వల్ల పెట్టుబడిదారులు రాష్ట్రం వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ సదస్సు ముగిసే నాటికి మరిన్ని కీలక ఒప్పందాలు కుదిరే అవకాశం ఉందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

దావోస్ సదస్సు ద్వారా లభించే ఈ పెట్టుబడులు తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరి పోస్తాయి. కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాలకు కూడా పరిశ్రమలను విస్తరించడం ద్వారా ప్రాంతీయ అసమానతలు తొలగిపోతాయి. వరంగల్, ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో పారిశ్రామిక వాతావరణం మెరుగుపడటం వల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. భవిష్యత్తులో తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్‌గా మారుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ప్రభుత్వం చూపిస్తున్న ఈ చొరవ వల్ల రాష్ట్ర అభివృద్ధి పథం మరింత వేగవంతం కానుంది. ప్రపంచ స్థాయి కంపెనీలు మన రాష్ట్రంలో తమ కార్యాలయాలను ప్రారంభించడం గర్వకారణంగా చెప్పవచ్చు.

# 'తండ్రీకొడుకులను విచారించే దమ్ముందా'

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పెను సంచలనంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ పరిణామాలపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సిట్ విచారణను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ కీలక నేత మాజీ మంత్రి హరీష్ రావును అధికారులు సుదీర్ఘంగా ఎనిమిది గంటల పాటు విచారించడం చర్చనీయాంశమైంది. ఈ విచారణపై విపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నాయి. ముఖ్యంగా అధికార పార్టీ కావాలనే తమ నేతలను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు గురిచేస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నోటీసులు ఇచ్చి విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని వారు భావిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ ప్రయోజనాల కోసం పోలీసు వ్యవస్థను వాడుకుంటున్నారని హరీష్ రావు విమర్శించారు. అసెంబ్లీలో కాంగ్రెస్ మంత్రుల వైఫల్యాలను ఎండగట్టినందుకే ప్రభుత్వం తనపై ఇటువంటి దాడులకు దిగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సుప్రీంకోర్టు క్లీన్ చిట్ ఇచ్చిన అంశాలను సైతం వివాదాస్పదం చేస్తూ ప్రభుత్వం భయపెట్టాలని చూస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఈ విచారణ అంతా కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించడానికేనని గులాబీ శ్రేణులు బలంగా నమ్ముతున్నాయి. రాజకీయాల్లో ఇటువంటి దిగజారుడు తనం గతంలో ఎప్పుడూ లేదని వారు ధ్వజమెత్తుతున్నారు. విచారణ అనంతరం మీడియాతో మాట్లాడిన హరీష్‌రావు సిట్ అధికారులకు సవాల్ విసిరారు. తనను విచారించిన వీడియోను బహిరంగంగా టెలికాస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తప్పుడు లీకులు ఇస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించడం ముఖ్యమంత్రికి అలవాటుగా మారిందని ఆయన ఎద్దేవా చేశారు. అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు తాను స్పష్టమైన సమాధానాలు ఇచ్చానని హరీష్ రావు పేర్కొన్నారు. ప్రభుత్వం దగ్గర నిజమైన ఆధారాలు ఉంటే బయటపెట్టాలి తప్ప ఇలాంటి డ్రామాలు ఆడకూడదని ఆయన హెచ్చరించారు. ఈ పరిణామాలతో తెలంగాణలో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం ఈ వ్యవహారంపై ఘాటుగా



స్పందించారు. గత బీఆర్ఎస్ సర్కార్ హయాంలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఇటు కాంగ్రెస్ కూడా అదే దారిలో పయనిస్తోందని ఆయన విమర్శించారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లవుతున్నా ఒక్క కీలక నేతను కూడా ఎందుకు అరెస్ట్ చేయలేదని ఆయన ప్రశ్నించారు. కేవలం ప్రకటనలకే పరిమితమవుతున్న ఈ విచారణ వెనుక ఏదో రహస్య ఒప్పందం ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఢిల్లీ నాయకత్వానికి ఫాంహౌజ్ పెద్దలకు మధ్య ఇంకా డీల్ కుదరలేదా అని ఆయన ఎద్దేవా చేశారు.

ఫోన్ ట్యాపింగ్ అనేది ఒక తీవ్రమైన నేరమని దీని వెనుక ఉన్న అసలు సూత్రధారులను విడిచిపెట్టి చిన్న చిన్న అధికారులను విచారించడం ఏంటని బండి సంజయ్ నిలదీశారు. గతంలో హరీష్‌రావు తన ఫోన్ ట్యాప్ అవుతోందని ఆవేదన వ్యక్తం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్సీ కవిత సైతం తన కుటుంబ సభ్యుల ఫోన్లను ప్రభుత్వం పర్యవేక్షిస్తోందని చెప్పిన సంగతిని ఆయన ప్రస్తావించారు. ఇప్పుడు విచారణ పేరుతో సాగదీస్తున్న తీరు చూస్తుంటే కర్ర విరగకుండా పాము చావకుండా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. కొండను తవ్వి కనీసం ఎలుకను కూడా పట్టుకోలేకపోయారని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యల నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసును అస్త్రంగా వాడుకుంటోందని బీజేపీ ఆరోపిస్తోంది. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య సాగునీటి కష్టాలు ఉన్నా వాటిని గాలికి వదిలేశారని బండి సంజయ్ అన్నారు. ప్రతి రోజూ ఫోన్ ట్యాపింగ్ అంటూ వార్తల్లో నిలవడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందని ఆయన విమర్శించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు ఈ కేసును ఇలాగే నాన్చుతూ రాజకీయ లబ్ధి పొందాలని రేవంత్ సర్కార్ చూస్తోందని ఆయన విశ్లేషించారు. విచారణలో పురోగతి లేకపోవడం వల్ల సామాన్య ప్రజలు సైతం ఈ తీరును చూసి నవ్వుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులైన తండ్రీకొడుకులను విచారించే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా అని కేంద్ర మంత్రి సవాల్ విసిరారు. సాక్ష్యాధారాలు ఉంటే తక్షణమే వారిని కటకటాల్లోకి నెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. విచారణ సంస్థలను రాజకీయ కక్షలకు వాడుకోవడం ప్రజాస్వామ్యానికి చేటని ఆయన హెచ్చరించారు. కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన తప్పులను సరిదిద్దాల్సింది పోయి అదే బాటలో ప్రయాణించడం సరికాదని ఆయన సూచించారు. ఫోన్ ట్యాపింగ్ విచారణలో పారదర్శకత లేకపోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆయన వెల్లడించారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ వ్యవహారం మునుముందు ఎన్ని మలుపులు తిరుగుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది. సిట్ అధికారులు సేకరించిన సమాచారం ఆధారంగా మరికొంతమంది కీలక నేతలకు నోటీసులు ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు ప్రతిపక్షాలు మాత్రం ఈ విచారణను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటిస్తున్నాయి. ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఇటువంటి చర్యలకు పాల్పడుతోందని వారు ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. విచారణ తీరుపై న్యాయపరంగా కూడా పోరాటం చేస్తామని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేస్తున్నారు. రాజకీయ ఆరోపణలు ప్రత్యారోపణల మధ్య రాష్ట్రంలో పాలన కుంటుపడుతోందనే విమర్శలు కూడా వస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభుత్వం ఎటువంటి కీలక ఆధారాలు సమర్పిస్తుందో చూడాలి. కేవలం నోటీసులకే పరిమితమైతే ప్రభుత్వ విశ్వసనీయత దెబ్బతినే ప్రమాదం ఉంది. బండి సంజయ్ చేసిన విమర్శలు అధికార పార్టీలో చర్చకు దారితీశాయి. విచారణ వేగం పెంచాలని లేదంటే ప్రజల్లో అనుమానాలు బలపడతాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తం మీద ఈ ఉదంతం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందే ప్రధాన చర్చనీయాంశంగా మారింది.

# ట్యాపింగ్ డ్రామాలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మున్సిపల్ ఎన్నికలు, రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిణామాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల అంశాన్ని పక్కదారి పట్టించేందుకే అధికార కాంగ్రెస్ ప్రభుత్వం, ఇతర శక్తులు కలిసి ఫోన్ ట్యాపింగ్ డ్రామాలు ఆడుతున్నాయని ఆమె తీవ్రంగా విమర్శించారు. పట్టణ ప్రాంతాల్లో జరిగే ఈ ఎన్నికల్లో బీసీలకు కనీసం 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఈ అంశంపై ఎందుకు గట్టిగా ప్రశ్నించడం లేదని ఆమె నిలదీయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ రెండు పార్టీలు కలిసి బీసీలను మోసం చేస్తున్నాయని, ప్రస్తుతం జరుగుతున్న విచారణల ద్వారా బాధితులకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం తనకు లేదని ఆమె స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి ముచ్చర్ల సత్యనారాయణ జయంతి వేడుకలు బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కవిత, ముచ్చర్ల సత్యనారాయణ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ వద్ద ప్రతిష్ఠించాలని డిమాండ్ చేశారు. దశాబ్దాలు గడిచినా ట్యాంక్ బండ్‌పై మన తెలంగాణ మూలాలకు సంబంధించిన గొప్ప వ్యక్తుల విగ్రహాలు తగిన సంఖ్యలో లేకపోవడం శోచనీయమని ఆమె అన్నారు. ఆంధ్రా నాయకుల విగ్రహాలను వెంటనే తొలగించాలని తాను కోరడం లేదని, అయితే భవిష్యత్తులో అవసరమైనప్పుడు ఆ నిర్ణయం తీసుకుందామని, కానీ ప్రస్తుతానికి మాత్రం తెలంగాణ బిడ్డల విగ్రహాలు కచ్చితంగా అక్కడ కొలువుదీరాలని ఆమె ఆకాంక్షించారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన ఎందరో



వీరుల చరిత్రను భావి తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తుచేశారు.

రాష్ట్రంలో ఇటీవల జరిగిన కులగణన ప్రక్రియపై కవిత తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనలో బీసీల జనాభా సంఖ్యను తక్కువగా చూపి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని ఆమె ఆరోపించారు. అయితే కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జాతీయ స్థాయి కులగణన ద్వారా రాష్ట్ర ప్రభుత్వ మోసాలు బయటపడే అవకాశం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీ ఉపకులాలకు ఎలాంటి అన్యాయం జరగకుండా ఉండేందుకు తెలంగాణ జాగృతి తరపున ప్రతి కులానికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరిస్తామని వెల్లడించారు. ఈ అంశంపై త్వరలోనే మేధావులతో కలిసి ఒక భారీ రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తామని, సామాజిక న్యాయం కోసం పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు. బీసీలు, ఎస్సీ, ఎస్టీలు మరియు మహిళలు రాజకీయాల్లోకి రావాలని, వారికి తమ సంస్థ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని పిలుపునిచ్చారు.

సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటు డిమాండ్‌పై తన సోదరుడు కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలపై కవిత సెటైర్లు వేశారు. గత పదేళ్ల కాలంలో అధికారంలో ఉన్నప్పుడు ఈ డిమాండ్‌ను పట్టించుకోకుండా ఇప్పుడు దాని గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఆమె వ్యాఖ్యానించారు. గతంలో జిల్లాల పునర్విభజన జరిగిన సమయంలోనే సికింద్రాబాద్‌ను ప్రత్యేక జిల్లాగా చేయాల్సి ఉండేదని, అలాగే ప్రొఫెసర్ జయశంకర్ వంటి మహనీయుల పేరును ఒక జిల్లాకు పెట్టాలని తాము భావిస్తున్నామని చెప్పారు. తెలంగాణ జాగృతి ప్రస్తుతానికి రాజకీయ పార్టీగా పూర్తిస్థాయిలో అవతరించలేదని, అందుకే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోటీ చేయడం లేదని ఆమె క్లారిటీ ఇచ్చారు. అయితే తెలంగాణ ప్రయోజనాల కోసం, రాష్ట్ర అస్తిత్వం కోసం పోరాడే వారికి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఆమె స్పష్టం చేశారు.

మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయకపోయినప్పటికీ, ప్రజా సమస్యలపై పోరాడే అభ్యర్థులు మద్దతు కోరితే కచ్చితంగా అందిస్తామని కవిత తెలిపారు. అవసరమైన చోట్ల తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి తాను స్వయంగా ప్రచారంలో పాల్గొంటానని చెప్పారు. రాజకీయాల్లో మార్పు రావాలంటే యువత, సామాజిక స్పృహ ఉన్నవారు చురుగ్గా పాల్గొనాలని ఆమె కోరారు. ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రస్తుతం కేవలం ఒక రాజకీయ క్రీడగా మారిందని, మాజీ మంత్రి హరీష్ రావుకు సిట్ నోటీసులు ఇవ్వడం అనేది కేవలం ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమేనని ఆమె కొట్టిపారేశారు. ఈ కేసు ద్వారా నిజమైన బాధితులకు న్యాయం జరుగుతుందని తాను భావించడం లేదని, ప్రభుత్వాలు కేవలం కక్ష సాధింపు చర్యలకే ప్రాధాన్యత ఇస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ వీరుల గౌరవం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని కవిత అన్నారు. ఒకవేళ భవిష్యత్తులో తమకు అధికారం లభిస్తే, తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమర వీరుడు శ్రీకాంతా చారి జయంతి మరియు వర్ధంతులను ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలుగా నిర్వహిస్తామని ఆమె హామీ ఇచ్చారు. అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన రాష్ట్రంలో వారిని గౌరవించుకోవడం మన కనీస ధర్మమని పేర్కొన్నారు.

## భవిష్యత్ బీఆర్ఎస్ పార్టీదే

**నల్లగొండ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**

**నల్లగొండ, విశాలభారతి:** రాష్ట్రంలో భవిష్యత్ బీఆర్ఎస్ పార్టీదేనని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని 16వ వార్డు కౌన్సిలర్ ఏర్పుల తర్షణ రవికుమార్ తన అనుచరులతో కలిసి మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించి మాట్లాడారు. కేసీఆర్ పదేళ్ల పాలన స్వర్ణయుగమని, రాష్ట్ర ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి రానున్న మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తున్నదని, ప్రజలకు అండగా కేసీఆర్ ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో రమేశ్, నాగరాజు, శ్రీను, కోటయ్య, క్రాంతి, వెంకన్న, అశోక్, ఆంజనేయులు తదితరులున్నారు.




# సింగరేణి అక్రమాలపై సీబీఐ విచారణ

**మొదటిపేజీ తరువాయి**

సింగరేణిలో ప్రస్తుతం జరుగుతున్న టెండర్ల ప్రక్రియపై బీఆర్ఎస్ నేత హరీష్ రావు చేసిన ఆరోపణలు కిషన్ రెడ్డి స్పందనకు ప్రధాన కారణమయ్యాయి. సీబీఐ విచారణ కావాలన్న డిమాండ్‌ను కేంద్రం స్వాగతిస్తుందని ఆయన ప్రకటించారు. అయితే ఈ విషయంలో ఒక సాంకేతిక అంశాన్ని ఆయన గుర్తు చేశారు. సింగరేణి సంస్థలో రాష్ట్ర ప్రభుత్వానికి 51 శాతం వాటా ఉన్నందున విచారణ జరిపించాలంటే రాష్ట్రం నుంచి అధికారికంగా ప్రతిపాదన రావాలని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపితేనే కేంద్ర సంస్థలు రంగంలోకి దిగే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే తక్షణమే కేంద్రానికి లేఖ రాయాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. గత ప్రభుత్వంలో జరిగిన తాడిచర్ల అక్రమాలతో పాటు ప్రస్తుత నైని బ్లాక్ వివాదాలపై విచారణ కోరుతూ లేఖ పంపాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విజ్ఞప్తి అందిన మరుక్షణమే సీబీఐ తన పనిని ప్రారంభిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. అవసరమైతే సింగరేణి నిర్వహణను కేంద్రం తన చేతుల్లోకి తీసుకునేందుకు కూడా వెనుకాడబోదని ఆయన హెచ్చరించడం గమనార్హం. ఇది సంస్థ భవిష్యత్తును కాపాడటానికేనని ఆయన వివరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన సైట్ విజిట్ సర్టిఫికేట్ నిబంధనపై కూడా కిషన్ రెడ్డి అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ నిబంధన కొత్త అక్రమాలకు దారితీస్తోందని విమర్శలు వస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. టెండర్ల ప్రక్రియలో పారదర్శకత లోపించడం వల్ల అర్హత కలిగిన సంస్థలకు అన్యాయం జరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం నిబంధనలను మార్చడం వల్ల సంస్థ ప్రతిష్ట దెబ్బతింటుందని ఆయన హెచ్చరించారు. ఈ సర్టిఫికేట్ నిబంధన వెనుక ఉన్న అసలు ఉద్దేశాలను బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణిని అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ రెండు పార్టీలు కూడా అవినీతికి అడ్డాగా మార్చేశాయని కిషన్ రెడ్డి విమర్శించారు. ఒకరి తప్పులను మరొకరు దాస్తూ ప్రజల ముందు డ్రామాలు ఆడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం నైని బ్లాక్ వ్యవహారం మాత్రమే కాకుండా గత పన్నెండు ఏళ్లుగా సింగరేణిలో తీసుకున్న ప్రతి పాలసీ నిర్ణయంపై స్వతంత్ర విచారణ జరగాలని ఆయన కోరారు. టెండర్ల కేటాయింపులో జరిగిన లోపాయికారి ఒప్పందాలను బయటకు తీయాలని ఆయన స్పష్టం చేశారు. మంత్రుల మధ్య వాటాల విషయంలో తేడాలు రావడం వల్లే ఇప్పుడు ఈ విషయాలు బయటకు వస్తున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజల ఆస్తి అయిన సింగరేణిని కాపాడుకోవడం తమ బాధ్యతగా కేంద్రం భావిస్తోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్రం తనకున్న వాటా మేరకు సంస్థ ప్రయోజనాల కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తన బాధ్యతను గుర్తించి పారదర్శకతకు సహకరించాలని ఆయన కోరారు. రాజకీయ విమర్శలు పక్కన పెట్టి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన హితవు పలికారు. అక్రమాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా శిక్షించబడాలని ఆయన ఆకాంక్షించారు.



రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన 30 వేల కోట్ల రూపాయల బకాయిల వల్ల సంస్థ ఆర్థికంగా చితికిపోతోందని కిషన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బకాయిలను చెల్లించకుండా సంస్థను నిర్వీర్యం చేయడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా రాజకీయం మానేసి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని ఆయన సూచించారు. సంస్థ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి కేవలం కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం పనిచేయడం దారుణమని ఆయన పేర్కొన్నారు. సింగరేణి వివాదం ఇప్పుడు కేంద్రం, రాష్ట్రం మధ్య ఒక పెద్ద పొలిటికల్ యుద్ధానికి దారితీసేలా కనిపిస్తోంది. కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. రెండు ప్రధాన పార్టీల అవినీతిని ఎండగడుతూ ఆయన చేసిన ప్రసంగం సింగరేణి కార్మికుల్లో చర్చనీయాంశంగా మారింది. విచారణ జరిగితే అనేక మంది పెద్దల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. సింగరేణి సంస్థను కాపాడుకోవడానికి కేంద్రం సిద్ధంగా ఉన్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయం అత్యంత కీలకం కానుంది. కేవలం మాటలకే పరిమితం కాకుండా నిజమైన విచారణకు సహకరిస్తేనే సంస్థలో పారదర్శకత వస్తుందని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# ఫోన్ ట్యాపింగ్ ఆధారాలు లేవు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



తెలంగాణ రాజకీయాల్లో మున్సిపల్ ఎన్నికల వేడి ఒక్కసారిగా పెరిగింది. రానున్న స్థానిక సంస్థల పోరులో భారత్ రాష్ట్ర సమితి ఘనవిజయం సాధించడం ఖాయమని మాజీ మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా చిట్ చాట్‌లో ఆయన అనేక కీలక అంశాలను ప్రస్తావించారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు తమ పార్టీకి అనుకూలంగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ప్రజలు ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే పార్టీ శ్రేణులు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

మున్సిపల్ ఎన్నికల ప్రచారం విషయంలో కేటీఆర్ ఒక స్పష్టమైన వ్యూహాన్ని వెల్లడించారు. ఈ ఎన్నికల్లో పార్టీ అధినేత కేసీఆర్ గానీ తాను గానీ నేరుగా ప్రచారం చేయాల్సిన అవసరం లేదని ఆయన వ్యాఖ్యానించారు. క్షేత్రస్థాయిలో పార్టీకి ఉన్న పటిష్టమైన యంత్రాంగమే గెలుపును ఖాయం చేస్తుందని ఆయన నమ్ముతున్నారు. గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కూడా నలభై శాతం సర్పంచ్ స్థానాలను దక్కించుకోవడం ద్వారా పార్టీ బలాన్ని నిరూపించుకున్నామని గుర్తు చేశారు. అదే జోరును మున్సిపల్ ఎన్నికల్లో కూడా కొనసాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక నాయకత్వమే ఈ ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొంటుందని ఆయన వివరించారు.

ఎన్నికల షెడ్యూల్ గురించి మాట్లాడుతూ శివరాత్రి పండుగ లోపు మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని కేటీఆర్ తెలిపారు. దీనికి సంబంధించి పార్టీ పరంగా అన్ని రకాల ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయని చెప్పారు. ఎన్నికల వ్యూహాలను అమలు చేయడంలో బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ప్రజలు కూడా మార్పును కోరుకుంటున్నారని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై స్పష్టత రావడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత సర్పంచ్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి స్వయంగా ప్రచారం నిర్వహించినప్పటికీ కాంగ్రెస్ ఆశించిన ఫలితాలను సాధించలేకపోయిందని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మేలు చేసే పనులు ఒక్కటి కూడా జరగలేదని ఆరోపించారు. కాంగ్రెస్ వైఫల్యాలే తమ గెలుపుకు పునాది అవుతాయని ఆయన విశ్లేషించారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పడానికి ఓటర్లు సిద్ధంగా ఉన్నారని ఆయన జోస్యం చెప్పారు.

రాష్ట్రంలోని జిల్లాల భవిష్యత్తుపై కేటీఆర్ ఒక ఆందోళనకరమైన ఆరోపణ చేశారు. పాలనా సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలను ఎత్తివేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా జనగాం, నారాయణపేట, వనపర్తి, సిద్దిపేట్, సిరిసిల్ల వంటి కీలక జిల్లాలను రద్దు చేసే ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నట్లు సమాచారం ఉందని తెలిపారు. జిల్లాలు ఉండాలా లేదా పోవాలా అనే అంశంపై ఈ మున్సిపల్ ఎన్నికలే తీర్పునిస్తాయని ఆయన పేర్కొన్నారు. జిల్లాల రద్దును అడ్డుకోవాలంటే ప్రజలు బీఆర్ఎస్ వైపు నిలబడాలని ఆయన కోరారు. ఇది రాష్ట్ర సమగ్రతకు సంబంధించిన అంశమని ఆయన హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత జరగబోయే ఎన్నికల వరుస క్రమాన్ని కూడా కేటీఆర్ వివరించారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తాయని ఆయన తెలిపారు. అయితే జిల్లా పరిషత్ ఎన్నికలను నిర్వహించే ఆలోచన ప్రభుత్వానికి లేనట్లు కనిపిస్తోందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత నేరుగా అసెంబ్లీ ఎన్నికలే వచ్చే అవకాశం ఉందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయని ఆయన విశ్లేషించారు. ప్రభుత్వం ముందస్తు ఎన్నికలకు వెళ్లే అవకాశం కూడా కొట్టిపారేయలేమని ఆయన అభిప్రాయపడ్డారు.

అభ్యర్థుల ఎంపిక ప్రక్రియపై కేటీఆర్ స్పష్టతనిచ్చారు. కేవలం సర్వేలు అభ్యర్థుల వ్యక్తిగత బలం ఆధారంగానే టిక్కెట్లు కేటాయిస్తామని ప్రకటించారు. మున్సిపాలిటీల వారీగా ఇప్పటికే ప్రత్యేక ఇన్‌ఛార్జ్‌లను నియమించడం ద్వారా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు. ఎనిమిది ఉమ్మడి జిల్లాల్లో సన్నాహక సమావేశాలు విజయవంతంగా ముగిశాయని ఆయన తెలిపారు. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత ఇస్తామని ఆయన వెల్లడించారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమైన నాయకులకే ఈసారి ఎన్నికల్లో అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. బస్తీబాట కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గత బీఆర్ఎస్ పాలనలో పేదలకు అందిన సంక్షేమ పథకాలను ప్రజలు ఇంకా గుర్తు పెట్టుకున్నారని ఆయన తెలిపారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి కంటే తాము చేసిన పనులే ఎక్కువని ఆయన వివరించారు. ప్రజల వద్దకు వెళ్లి వాస్తవాలను వివరిస్తున్నామని ఆయన చెప్పారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుండి తమకు అద్భుతమైన స్పందన లభిస్తోందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అవినీతి ఆరోపణల విషయంలో ప్రభుత్వం ద్వంద్వ నీతిని అవలంబిస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ లేదా ఫార్ములా ఈ వంటి కేసుల్లో ఒక్క ఆధారం కూడా చూపలేకపోయారని విమర్శించారు. ఫార్ములా ఈ కేసులో నిందితులుగా ఆరోపించిన సంస్థలతోనే ముఖ్యమంత్రి దావోస్‌లో చర్చలు జరపడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. బొగ్గు కుంభకోణంపై సీబీఐ విచారణ కోరే దమ్ము ప్రభుత్వానికి ఉందా అని ఆయన సవాల్ విసిరారు. ప్రభుత్వ నిర్ణయాలు కేవలం రాజకీయ కక్ష సాధింపు కోసమే జరుగుతున్నాయని ఆయన దుయ్యబట్టారు. న్యాయపరంగా ఎదుర్కొంటామని ఆయన స్పష్టం చేశారు. చివరగా హైదరాబాద్ నగర అస్తిత్వంపై కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి తీసుకుంటున్న తుగ్లక్ నిర్ణయాల వల్ల జంట నగరాల ప్రతిష్ట దెబ్బతింటోందని వ్యాఖ్యానించారు. అభివృద్ధిని గాలికొదిలేసి కేవలం విమర్శలకే పరిమితమైన ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికలు తెలంగాణ రాజకీయాల్లో ఒక మలుపు కానున్నాయని ఆయన పేర్కొన్నారు. అన్ని మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా తాము ముందుకు సాగుతామని ఆయన పిలుపునిచ్చారు. కార్యకర్తలు ఐక్యంగా ఉండి పార్టీని గెలిపించుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

## జిల్లాస్థాయి ప్రతిభ పోటీకి ఎంపికైన ఇద్దరు విద్యార్థినులు



**దేవరుప్పుల, విశాలభారతి:** దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు వారాల ఉజ్వల, మరియు జోగు విజయలక్ష్మి జిల్లా స్థాయి సాంఘిక శాస్త్రం ప్రతిభ పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాల స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి, అని మూడు అంచలుగా నిర్వహించిన పోటీల్లో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేయగా, ఆ జాబితాలో సింగరాజు పల్లి గ్రామ పాఠశాల నుండి వీరిద్దరూ రక్షించుకున్నారు. ఈ పోటీల్లో వారాల ఉజ్వల, ప్రథమ స్థానంలో నిలిచి ప్రత్యేక ప్రతిభను చాటుకున్నారు. ఎంపికైన ఈ ఇద్దరు విద్యార్థినులు వచ్చే నెల జనగామలో నిర్వహించనున్న జిల్లా స్థాయి ప్రతిభ పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినులను వారి ప్రతిభకు మార్గ నిర్దేశం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని షానా పట్టిక ఉపాధ్యాయురాలు సుచిత్ర ఆనంద్ హర్షితిరేఖలతో అభినందించారు.

## వేంసూరులో ఆరోగ్య శిబిరం విజయవంతం




- **హెచ్ఐవి, బీపీ, షుగర్, హెచ్‌బీ పరీక్షలు నిర్వహణ**
- **మందుల పంపిణీతో పాటు ఆరోగ్య అవగాహన**
- **సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్న సూచన**

**సత్తుపల్లి,విశాలభారతి:**

వైఆర్‌జీ కేర్ సంస్థ, లింక్ వర్కర్స్ స్కీం మరియు తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో, వేంసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహకారంతో వేంసూరు గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం విజయవంతంగా పూర్తయింది.శిబిరంలో హెచ్ఐవి పరీక్షలతో పాటు బీపీ, షుగర్, హెచ్‌బీ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డా. హిమా ప్రియాంక మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. డీఆర్పీ శివ మాట్లాడుతూ, సమాజంలో ఆరోగ్య విషయాలు, ముఖ్యంగా సుఖవ్యాధులపై సరైన అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ట్రక్కర్లు, వలస కూలీలు ప్రతి ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైఆర్‌జీ కేర్ సూపర్వైజర్ కావేరి, లింక్ వర్కర్స్ రవి, ముత్తయ్య, స్వప్న, కవిత తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో 'సిట్' చిచ్చు!

**మొదటిపేజీ తరువాయి**



కోరడం ద్వారా వివాదం మరింత ముదిరింది. హరీష్ రావు వ్యాఖ్యలకు సిట్ క్లారిటీకి మధ్య ఎక్కడో పొంతన కుదరడం లేదన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలోనూ వార్తా సంస్థల్లోనూ చక్కర్లు కొడుతున్న లీకులు బీఆర్ఎస్ పార్టీ మూలాలను కదిలిస్తున్నాయి. ఈ లీకులు నిజమా కాదా అన్న విషయాన్ని పక్కన పెడితే అవి సృష్టించే ప్రభావం మాత్రం పార్టీకి పెద్ద తలనొప్పిగా మారింది. సిట్ లీక్స్ ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం విచారణ సమయంలో హరీష్ రావు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారట. స్వంత ప్రభుత్వ హయాంలోనే తన ఫోన్ ట్యాపింగ్‌కు గురైందని అధికారులు చెప్పడంతో ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 2018 అసెంబ్లీ ఎన్నికల సమయం నుండి కొన్ని నెలల పాటు ఆయన ప్రతి కదలికపై నిఘా ఉంచారని అధికారులు ఆధారాలు చూపినట్లు వార్తలు వస్తున్నాయి. అధికార పీఠంపై ఉన్న సమయంలోనే తమ నాయకత్వంలోనే పని చేసే వ్యవస్థలు తనపై నిఘా పెట్టడం ఆయనను తీవ్రంగా కలచివేసిందని అనుచరులు భావిస్తున్నారు. ఈ పరిణామం విన్న హరీష్ రావు ఒక్కసారిగా అప్రమత్తమై అధికారులు అడిగే ప్రతి ప్రశ్నను నోట్ చేసుకుంటూ విచారణలో చాలా జాగ్రత్తగా వ్యవహరించారని ప్రచారం జరుగుతోంది.

కేవలం తన ఫోన్ మాత్రమే కాకుండా తన చుట్టూ ఉన్న ముఖ్య అనుచరుల ఫోన్లు సైతం ట్యాపింగ్ కు గురైనట్లు సిట్ అధికారులు చెప్పడంతో హరీష్ రావు అసహనం వ్యక్తం చేశారని సమాచారం. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఎవరు ఉన్నారో తెలుసుకోవాలన్న కుతూహలం ఒకవైపు, తనపై నమ్మకం లేకే ఇలా చేశారా అన్న బాధ మరోవైపు ఆయనను చుట్టుముట్టాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సిట్ అధికారులు పక్కా ఆధారాలతో టైమ్ స్టాంపులను వివరించినట్లు వస్తున్న లీకులు బీఆర్ఎస్ పార్టీలోని అంతర్గత కుమ్ములాటలను బహిర్గతం చేస్తున్నాయి. బాధితుడిగా మారిన హరీష్ రావు ఇప్పుడు ఈ విషయాన్ని ఏ విధంగా తీసుకుంటారో అన్నది ఆసక్తికరంగా మారింది. పార్టీలో అగ్ర నాయకత్వంపై ఆయనకు ఉన్న నమ్మకం ఈ లీకుల ద్వారా సడలే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

గులాబీ దళంలో హరీష్ రావు పాత్ర వెలకట్టలేనిది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఆయన పోషించిన పాత్ర కార్యకర్తల్లో ఆయనకు విపరీతమైన క్రేజ్ తెచ్చిపెట్టింది. కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడిగా మేనల్లుడిగా ఉన్న హరీష్ రావుపైనే నిఘా పెట్టారన్న వార్త కార్యకర్తలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. పార్టీని కాపాడుకోవడంలో ఎప్పుడూ ముందుండే నాయకుడిపైనే ఇటువంటి చర్యలకు పాల్పడ్డారంటే పార్టీలో ఏదో జరుగుతోందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ ఈ లీకులు నిజమైతే పార్టీ భవిష్యత్తుపై అవి పెద్ద ప్రభావమే చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా కేటీఆర్ హరీష్ రావు మధ్య ఉన్న సత్సంబంధాలను దెబ్బతీసేందుకు ఇవి ఉపయోగపడతాయన్న ఆందోళన పార్టీ నేతల్లో వ్యక్తమవుతోంది.

ఈ లీకుల వెనుక అసలు ఉద్దేశ్యం హరీష్ రావును పార్టీకి దూరం చేయడమేనా అన్న సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్ అనేది ఒక నేరమైతే స్వంత పార్టీ నేతలపై నిఘా ఉంచడం అనేది నైతిక విలువలకు సంబంధించిన విషయం. ఈ విషయంలో హరీష్‌రావును బలిపశువును చేశారా లేక ఆయనను ఇబ్బంది పెట్టేందుకు ప్రభుత్వం ఈ లీకులను సృష్టించిందా అన్నది ఇంకా తేలాల్సి ఉంది. సిట్ అధికారుల వద్ద ఉన్న సమాచారం బయటకు రాకుండా ఉండాల్సింది పోయి ఇలా లీకుల రూపంలో వెలుగులోకి రావడం అనేక ప్రశ్నలకు తావిస్తోంది. ఒకవేళ ఇవి కావాలని సృష్టించిన లీకులయితే వీటి వెనుక ఉన్న సూత్రధారులు ఎవరన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా కేటీఆర్ హరీష్ రావు మధ్య గ్యాప్ పెంచేందుకు రాజకీయ శక్తులు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. పార్టీలో నంబర్ టూ స్థానం కోసం పోటీ ఉందన్న ప్రచారం ఎప్పటి నుంచో ఉన్నప్పటికీ బయటకు మాత్రం ఇద్దరూ కలిసే కనిపిస్తారు. ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ లీకుల ద్వారా హరీష్‌రావులో అసమ్మతిని రగిలించి తద్వారా పార్టీని బలహీనపరచాలని ప్రత్యర్థులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ కీలక నాయకుడిపైనే నిఘా పెట్టారన్న ప్రచారం నిజమైతే కార్యకర్తలు ఎవరిని నమ్మాలో తెలియని అయోమయంలో పడిపోతారు. దీనివల్ల పార్టీ నిర్మాణానికే పెను ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని రాజకీయ పండితులు హెచ్చరిస్తున్నారు.

హరీష్ రావు విచారణలో వెల్లడైన విషయాలు కేవలం రాజకీయ ఆరోపణలకే పరిమితం కాకుండా చట్టపరమైన చిక్కులను కూడా తెచ్చిపెట్టేలా ఉన్నాయి. ఒకవేళ ఆయన ఫోన్ ట్యాపింగ్ నిజమని తేలితే దానికి బాధ్యులైన అధికారులతో పాటు ఆ ఆదేశాలు ఇచ్చిన రాజకీయ పెద్దలపై కూడా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇది చినికి చినికి గాలివానలా మారి పార్టీ ప్రతిష్టను గంగలో కలిపే అవకాశం ఉంది. హరీష్‌రావు ఈ విషయంలో మౌనంగా ఉంటారా లేక పార్టీ వేదికలపై తన గళాన్ని వినిపిస్తారా అన్నది చూడాలి. సిట్ అధికారులు ఈ లీకులను అధికారికంగా ధృవీకరించనప్పటికీ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం మాత్రం ఆగడం లేదు.

అధికార పార్టీలో ఉన్న సమయంలోనే ఇటువంటి వ్యవహారాలు జరగడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు వంటిది. ఒక నాయకుడి వ్యక్తిగత స్వేచ్ఛను హరించేలా ఫోన్ ట్యాపింగ్ చేయడం తీవ్రమైన నేరంగా పరిగణించాలి. హరీష్ రావు వంటి ప్రజాదరణ ఉన్న నాయకుడిపైనే ఇటువంటి ప్రయోగాలు జరిగితే సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ లీకులు కేవలం రాజకీయ లబ్ధి కోసమేనా లేక నిజంగానే నిజాలు బయటకు వస్తున్నాయా అన్నది కాలమే నిర్ణయించాలి. ఈ గందరగోళ పరిస్థితుల్లో పార్టీ నాయకత్వం ఏ విధంగా స్పందిస్తుందో అన్నది కార్యకర్తలకు అత్యంత కీలకంగా మారింది.

చివరగా ఈ ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ ఎటు వైపు వెళ్తుందో ఎవరికీ అంతుచిక్కడం లేదు. సిట్ లీక్స్ వల్ల కలిగే నష్టం హరీష్ రావుకు మాత్రమే కాకుండా మొత్తం బీఆర్ఎస్ పార్టీకి తగిలే అవకాశం ఉంది. పార్టీలోని అగ్ర నేతల మధ్య చిచ్చు పెట్టేందుకు ఈ లీకులు అగ్నిలా పనిచేస్తున్నాయి. హరీష్ రావు తనపై జరిగిన ఈ నిఘా వ్యవహారంపై ఏ విధంగా స్పందిస్తారు ఆయన తదుపరి అడుగులు ఎలా ఉంటాయన్నది తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు హాట్ టాపిక్. ఒకవేళ నిజంగానే ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉంటే అది తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త ధృవపు మార్పులకు శ్రీకారం చుట్టే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ మొత్తం వ్యవహారంపై క్లారిటీ రావాలంటే సిట్ అధికారులు పూర్తి వివరాలను అధికారికంగా వెల్లడించాల్సి ఉంటుంది. అప్పటి వరకు ఈ ఊహాగానాలు లీకులు కొనసాగుతూనే ఉంటాయి. బీఆర్ఎస్ పార్టీ తన ఉనికిని కాపాడుకోవడానికి ఈ అంతర్గత వివాదాల నుండి ఎలా బయటపడుతుందో వేచి చూడాలి. ఈ విచారణ ప్రక్రియ ముగిసేసరికి మరెన్ని నిజాలు బయటకు వస్తాయో మరెంత మంది రాజకీయ నేతల భవితవ్యం మారుతుందో అన్నది ఇప్పుడు అందరిలో నెలకొన్న ప్రశ్న.

# ఏసీబీ గాలం.. రూ.100 కోట్ల తిమింగలం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**




తెలంగాణ రాష్ట్రంలో అవినీతి అధికారుల గుండెల్లో ఏసీబీ దాడులు ప్రస్తుతం వణుకు పుట్టిస్తున్నాయి. వరుసగా జరుగుతున్న ఈ సోదాలు ప్రభుత్వ యంత్రాంగంలోని లొసుగులను బయటపెడుతుండగా తాజాగా హన్మకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి నివాసంలో జరిగిన దాడులు సంచలనంగా మారాయి. కేవలం ఒక చిన్న ఫైల్ ప్రాసెసింగ్ కోసం లంచం డిమాండ్ చేస్తూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా చిక్కిన వెంకట్ రెడ్డి అక్రమ ఆస్తుల చిట్టా చూసి సామాన్య ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ఈ వ్యవహారం ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది.

అవినీతి నిరోధక శాఖ అధికారులు ఒకేసారి హైదరాబాద్ సహా నల్గొండ, మిర్యాలగూడ, హన్మకొండ వంటి కీలక ప్రాంతాల్లోని వెంకట్ రెడ్డి నివాసాలపై దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో బయటపడ్డ ఆస్తుల విలువ మార్కెట్ ధర ప్రకారం సుమారు వందల కోట్లలో ఉండొచ్చని ప్రాథమిక అంచనా వేస్తున్నారు. కేవలం పదవిని అడ్డం పెట్టుకుని ఇన్ని ఆస్తులు ఎలా కూడబెట్టారనే అంశంపై ప్రస్తుతం లోతైన విచారణ సాగుతోంది. ఈ వరుస దాడులు అవినీతి అధికారుల అక్రమ సామ్రాజ్యాన్ని ఒక్కొక్కటిగా కూల్చేస్తున్నాయి. అధికారులు గుర్తించిన ఆస్తుల వివరాలు అత్యంత విస్తుగొలిపేలా ఉన్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ లోని ఎల్బీ నగర్ వంటి అత్యంత ఖరీదైన ఏరియాల్లో రెండు విలాసవంతమైన విల్లాలు ఆయన పేరిట ఉన్నట్లు పత్రాలు లభ్యమయ్యాయి. వీటి విలువ ప్రస్తుతం కోట్లల్లో పలుకుతోంది. పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ అధికారి తన పెట్టుబడులను విపరీతంగా పెంచినట్లు అర్థమవుతోంది. ప్లాట్లు, భూములు ఇలా ప్రతి విభాగంలోనూ ఆయన అక్రమ సంపాదన పాకిపోయింది. ఈ సోదాల సందర్భంగా అధికారులు సుమారు 10 ప్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. వివిధ రియల్ ఎస్టేట్ వెంచర్లలో బినామీల పేర్లతో ఈ ప్లాట్లు కొనుగోలు చేసినట్లు అనుమానిస్తున్నారు. రిజిస్ట్రేషన్ విలువల ప్రకారం వీటి రేటు తక్కువగా ఉన్నా బహిరంగ మార్కెట్ లో వీటి ధర ఊహించని స్థాయిలో ఉంది. ఇలాంటి కీలక ఆస్తుల పత్రాలు లభించడంతో ఏసీబీ బృందం మరిన్ని కోణాల్లో దర్యాప్తును వేగవంతం చేసింది.

వ్యవసాయ రంగాన్ని కూడా ఈ అవినీతి అధికారి వదల్లేదని సోదాల్లో వెల్లడైంది. సుమారు 14 ఎకరాల వ్యవసాయ భూమికి సంబంధించిన పత్రాలను అధికారులు సీజ్ చేశారు. తన సొంత జిల్లాతో పాటు పలు ఇతర జిల్లాల్లో కూడా ఈ భూములు ఉన్నట్లు సమాచారం. సాధారణంగా రైతులకు అందాల్సిన ఫలాలను కూడా ఇలాంటి అధికారులు తన అక్రమ మార్గాల్లో మళ్ళించుకున్నారా అనే అనుమానాలు ఇప్పుడు కలుగుతున్నాయి. ల్యాండ్ సెటిల్మెంట్ల ద్వారానే ఈ ఆస్తులు సంపాదించినట్లు తెలుస్తోంది.

కేవలం స్థిరాస్తులే కాకుండా చరాస్తుల విషయంలో కూడా వెంకట్ రెడ్డి భారీగా వెనకేసినట్లు అధికారులు గుర్తించారు. ఆయన నివాసంలో మరియు బ్యాంక్ లాకర్లలో జరిపిన తనిఖీల్లో సుమారు 2 కిలోల బంగారం బయటపడింది. ప్రస్తుతం మార్కెట్లో బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్న వేళ ఇంత పెద్ద మొత్తంలో బంగారం దొరకడం గమనార్హం. నగదు రూపంలోనే కాకుండా ఇలా బంగారు బిస్కెట్లు, ఆభరణాల రూపంలో కూడా సంపాదనను దాచుకున్నట్లు స్పష్టమవుతోంది. నగదు నిల్వల విషయంలో కూడా ఏసీబీ గట్టి నిఘా పెట్టింది. వివిధ బ్యాంకు ఖాతాల్లో కలిపి సుమారు 50 లక్షల రూపాయల బ్యాంక్ బ్యాలెన్స్ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. రోజువారీ లావాదేవీల కోసం ఇంత పెద్ద మొత్తాన్ని ఖాతాల్లో ఉంచడం చూస్తే ఆయన ఆర్థిక బలం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. దీనికి అదనంగా ఇంట్లో దొరికిన నగదు మరియు ఇతర విలువైన వస్తువులను కూడా అధికారులు లెక్కగడుతున్నారు. అడిషనల్ కలెక్టర్ హోదాలో ఉండి ప్రజలకు సేవ చేయాల్సింది పోయి ప్రతి పనికి లంచం ఆశించడం వల్ల సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం వచ్చే బాధితుల నుంచి ఆయన పెద్ద మొత్తంలో వసూలు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. బినామీలను అడ్డుపెట్టుకుని అసలు ఆస్తుల మూలాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేసినా ఏసీబీ పక్కా ప్లాన్ తో ఈ గుట్టును రట్టు చేసింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ అధికారి ఉదంతం తీవ్ర చర్చనీయాంశమైంది. ఒకవైపు టాలీవుడ్ హీరోయిన్ టీనా శ్రావ్య కుక్కను బంగారం తూకంలో వేయించి వివాదాల్లో చిక్కుకున్న ఘటన వార్తల్లో నిలిస్తే మరోవైపు వందల కోట్ల అక్రమాస్తులు గడించిన ఈ అధికారి వ్యవహారం జనాల్లో ఆగ్రహం కలిగిస్తోంది. అధికారిక విధులను పక్కన పెట్టి స్వార్థ ప్రయోజనాల కోసం పాకులాడే అధికారుల పరిస్థితి ఇలాగే ఉంటుందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఏసీబీ అధికారులు ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న అన్ని పత్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఇంకా ఎన్ని బ్యాంకు లాకర్లు ఉన్నాయి? ఎవరెవరి పేరు మీద ఇతర ఆస్తులు ఉన్నాయనే దానిపై ఆరా తీస్తున్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అవినీతికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యలు రాష్ట్రంలో నీతివంతమైన పాలనకు నాంది పలకాలని సామాన్యులు కోరుకుంటున్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



- **రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**
- **నల్లగొండ టీఎన్జీవోస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ**


**నల్లగొండ, విశాలభారతి:**

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలన్నింటినీ సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో నల్లగొండ టీఎన్జీవోస్ యూనియన్ 2026 డైరీ, క్యాలెండర్‌ను బుధవారం మంత్రి ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యోగుల ఈహెచ్ఎస్, పెండింగ్ బిల్లులు, డీఏల విడుదలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. టీఎన్జీవోస్ సంఘం భవన నిర్మాణాం పూర్తికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు నెలనెలా ఠంచనుగా వేతనాలు చెల్లిస్తున్నామన్నారు. ఉద్యోగులు బాధ్యతగా పనిచేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమములో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి, కార్యదర్శి జే.శేఖర్ రెడ్డి, సెంట్రల్ యూనియన్ ఉపాధ్యక్షుడు సిహెచ్. నర్సింహచారి, విజయ్, ఏడుదొడ్ల వెంకట్రామి రెడ్డి, జయరాజు, డీఐ రాజు, దశరథ, ప్రదీప్, లక్ష్మయ్య, లింగయ్య నారాయణస్వామి రాణదేవ్, మధుసూదనా చారి,సైదులు నాయక్, భాస్కర్, అజీముద్దీన్ రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఆశావాహుల నుండి దరఖాస్తులు స్వీకరణ

- **అధిష్టానం నిర్ణయమే ఫైనల్**
- **సమిష్టిగా కృషి చేసి కాంగ్రెస్ ను గెలిపిద్దాం**
- **టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగా సీతారాములు**

**కొత్తగూడెం, విశాలభారతి:**



కొత్తగూడెం పట్టణంలో గల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు త్వరలో జరగనున్న కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి పోటీ చేయు పార్టీ ఆశావాహుల నుండి టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు దరఖాస్తులను స్వీకరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో సమిష్టిగా పని చేయాలని, అధిష్టానం సర్వే ద్వారా అభ్యర్థుల ఎంపికను నిర్ణయిస్తుందని, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం కదం తొక్కుదామని, ప్రజా ప్రభుత్వంలో పేదల కోసం తీసుకొచ్చిన అనేక సంక్షేమ , అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు .

# సర్పంచ్ ఎన్నికల జోష్‌ను కొనసాగిద్దాం

**మొదటిపేజీ తరువాయి**

మార్గదర్శకాలను కూడా స్పష్టంగా వివరించారు. గత కాలంలో జరిగిన ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. గత మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆశించిన స్థాయి ఫలితాలను సాధించలేకపోయిందని, చాలా తక్కువ స్థానాలతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చిందని ఆయన నిజాయితీగా అంగీకరించారు. అయితే గతాన్ని తలుచుకుని కూర్చోకుండా, ఆ అనుభవాల నుండి పాఠాలు నేర్చుకుని ఈసారి ఎలాగైనా మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించాలని ఆయన స్పష్టం చేశారు. ఓటమి భయం వీడి, గెలుపుపై నమ్మకంతో ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో కష్టపడాల్సిన సమయం ఆసన్నమైందని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు కాంగ్రెస్ పార్టీకి ఎంతో అనుకూలంగా ఉన్నాయని మంత్రి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల కంటే కూడా, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన భారీ విజయం పార్టీకి కొండంత అండగా నిలిచిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు కాంగ్రెస్ వైపు ఏకపక్షంగా నిలిచారని, ఈ అద్భుతమైన ఫలితాలే పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని ఆయన పేర్కొన్నారు. ఇదే సానుకూల పవనాలను పట్టణ ప్రాంతాల్లో కూడా కొనసాగిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలని మంత్రి ఆకాంక్షించారు.

ఈ ఎన్నికలను అస్సలు ఆషామాషీగా తీసుకోవద్దని మంత్రి శ్రేణులను హెచ్చరించారు. పట్టణ ఓటర్లు ఎంతో విజ్ఞతతో ఆలోచిస్తారని, కాబట్టి నిర్లక్ష్యానికి ఏమాత్రం తావులేకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీకి ఉన్న అసలు బలాన్ని నిరూపించుకోవడానికి ఇదొక గొప్ప అవకాశమని ఆయన అభివర్ణించారు. జిల్లాలోని మెజార్టీ మున్సిపల్ స్థానాలను కైవసం చేసుకోవడమే మన తదుపరి ప్రధాన లక్ష్యమని, ఇందుకోసం




ప్రతి నాయకుడు మరియు కార్యకర్త ఒక సైనికుడిలా అంకితభావంతో పనిచేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా కోరారు.

మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించాలంటే నాయకుల మధ్య సమన్వయం అనేది అత్యంత కీలకమైన అంశమని మంత్రి నొక్కి చెప్పారు. స్థానికంగా ఉండే నాయకుల మధ్య చిన్న చిన్న విభేదాలు ఉండటం సహజమని, అయితే ఎన్నికల సమయంలో వాటన్నింటినీ పక్కన పెట్టాలని ఆయన సూచించారు. పార్టీ గెలుపే పరమావధిగా అందరూ ఏకతాటిపైకి వచ్చి సమష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. అంతర్గత కలహాల వల్ల పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉందని, అటువంటి పరిస్థితులు తలెత్తకుండా జిల్లా స్థాయి నాయకత్వం ఎప్పటికప్పుడు సమీక్షలు జరుపుతూ కార్యకర్తలను సమన్వయం చేయాలని ఆదేశించారు.

ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం చేస్తున్న మేలును ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని, అప్పుడే ప్రజల్లో పార్టీ పట్ల మరింత నమ్మకం పెరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా ఉపయోగ కార్యక్రమాలను ప్రజల్లోకి ప్రచారం చేయడంలో కార్యకర్తలు సోషల్ మీడియాను కూడా సమర్థవంతంగా వాడుకోవాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని ఓట్లుగా మలుచుకోవడంలో స్థానిక నాయకులు క్రియాశీలక పాత్ర పోషించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

రాష్ట్ర భవిష్యత్తు, పార్టీ రాజకీయ ప్రస్థానానికి ఈ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఒక దిక్సూచిగా మారతాయని మంత్రి పేర్కొన్నారు. ఈ ఫలితాలే రాబోయే రోజుల్లో పార్టీ బలాన్ని నిర్ణయిస్తాయని, అందుకే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. పట్టణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి పార్టీ ఇచ్చే హామీలను ప్రజలకు వివరించాలని చెప్పారు. అభివృద్ధి మంత్రమే కాంగ్రెస్‌ను విజయపథంలో నడిపిస్తుందని, ప్రజలు ఇప్పటికే మార్పును కోరుకుంటున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఎన్నికల ప్రచారం నిర్వహించేటప్పుడు ప్రజలతో నేరుగా మమేకం కావాలని, వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ ముందుకు సాగాలని మంత్రి సూచించారు. కేవలం బహిరంగ సభలకే పరిమితం కాకుండా గల్లీ గల్లీ తిరుగుతూ పార్టీ సిద్ధాంతాలను వివరించాలని చెప్పారు. యువతను, మహిళలను పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారంలో భాగస్వాములను చేయాలని, వారి మద్దతు పార్టీకి ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి ఉన్న పటిష్టమైన యంత్రాంగం సరిగ్గా పనిచేస్తే ఏ శక్తి మనల్ని అడ్డుకోలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్యకర్తల్లో విశ్వాసాన్ని నింపారు.

మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ రాకముందే క్షేత్రస్థాయిలో కసరత్తు మొదలుపెట్టాలని, అభ్యర్థుల ఎంపిక విషయంలో కూడా అత్యంత పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన పార్టీ నేతలకు సూచించారు. ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్నవారికే టికెట్లు దక్కేలా చూడాలని, పార్టీ కోసం కష్టపడే వారికే ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. బలమైన అభ్యర్థులను రంగంలోకి దించడం ద్వారా విజయావకాశాలు మెరుగుపడతాయని, ప్రతి వార్డులోనూ పార్టీ జెండా ఎగిరేలా గట్టి వ్యూహం సిద్ధం చేయాలని ఆయన సమావేశంలో పాల్గొన్న వారందరికీ హితబోధ చేశారు.

ముగింపులో భాగంగా, ప్రతి ఒక్క కార్యకర్త నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీ విజయానికి కృషి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించే ఘన విజయం రాష్ట్ర రాజకీయాల్లో ఒక మైలురాయిగా నిలిచిపోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలపై కాంగ్రెస్ ఆధిపత్యం సాధిస్తేనే పట్టణ ప్రాంతాల అభివృద్ధి వేగవంతం అవుతుందని ప్రజలకు వివరించాలని చెప్పారు. సమైక్యంగా పోరాడితే విజయం మనదేనని, ఆ దిశగా ప్రతి అడుగు బాధ్యతాయుతంగా పడాలని కోరుతూ మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు

## బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క



**నిజామాబాద్, విశాలభారతి:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి, శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క బుధవారం పర్యటించారు మెండోరా మండలం లోని సావెల్ గ్రామం నుండి తడపాకల్ వాగు వరకు 2.15 కోట్ల తో చేపట్టనున్న బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు .ఆ తరువాత మంత్రి మాట్లాడుతూ గత సర్పంచ్ ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లాలో అత్యధిక స్థానాలు గెలిపించారని అదే విధంగా మున్సిపాలిటీ ఎన్నికల్లో అత్యధికంగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు,రాబోయే పుష్కరాల సందర్భంగా బాసర నుండి భద్రాచలం వరకు గల గోదావరి తీర ప్రాంతంలో అభివృద్ధి కి ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి, సావెల్ గ్రామ సర్పంచ్ కంచు లావణ్య, అధికారులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## జేఈఈ మెయిన్స్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**నిజామాబాద్, విశాలభారతి:** జిల్లా కేంద్రంలోని అర్సపల్లి లో గల ఏ.వీ ఎంటర్ ప్రైజెస్ కంప్యూటర్ బేస్డ్ ఎగ్జామినేషన్ సెంటర్ లో కొనసాగుతున్న జేఈఈ మెయిన్స్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. 175 మంది విద్యార్థులకు గాను ఉదయం సెషన్ పరీక్షకు 173 మంది, మధ్యాహ్నం సెషన్ పరీక్షకు 171 మంది హాజరయ్యారని కేంద్రం నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కాగా, సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? సరిపడా పోలీసు బందోబస్తు ఉందా అని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, జెనరేటర్ ఇత్యాది వసతులు అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. కలెక్టర్ వెంట పరీక్ష కేంద్రం అబ్జర్వర్ శ్రీకాంత్, సెంటర్ ఇంచార్జి జావీద్, నార్త్ తహసీల్దార్ విజయ్ కాంత్ తదితరులు ఉన్నారు.

## ప్రతి వ్యక్తి రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**నందిపేట్ ఎస్సై శ్యామ్ రాజ్**




**ఆర్మూర్, విశాలభారతి:** ప్రతి వ్యక్తి రోడ్డు భద్రత నియమాలు కచ్చితంగా పాటించాలని నందిపేట్ ఎస్సై శ్యామ్ రాజ్ బుధవారం కోరారు. నందిపేట్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించ అరైవ్ అలైవ్ కార్యక్రమంలో మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని కోరారు, మద్యం సేవించి వాహనాలు నడుపుతే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా ప్రతి టూ వీలర్ నడిపేవారు హెల్మెట్ ధరించి తగిన పత్రాలను ఉంచుకోవాలని కోరారు, వాహనాలు అజాగ్రత్త నడిపితే మరియు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

## త్రిపుర గవర్నర్ ఆతిథ్యంలో బోధన్ ప్రముఖులు



**నిజామాబాద్, విశాలభారతి:** సంక్రాంతి పండుగ సందర్భంగా బోధన్ పట్టణంలోని ప్రముఖులు విహారయాత్రకు బయలుదేరారు అందులో భాగంగా అస్సాం. మేఘాలయ. త్రిపుర రాష్ట్రాలకు విహారయాత్రకు వెళ్లిన సందర్భంగా త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని కలవడం జరిగిందని బోధన్ పట్టణమ్ లోని సీనియర్ న్యాయవాది నరసింహారెడ్డి తెలిపారు త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని కలిసిన వారిలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ఇందూర్ విద్యాసంస్థల అధినేత కొడాలి కిషోర్ కుమార్. వంశీ హై స్కూల్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్. ఉషోదయ విద్యాసంస్థల డైరెక్టర్ సూర్య ప్రకాష్. పట్టణ ప్రముఖులు. ఎంకే చౌదరి. సుబ్బారావు వ్యాపారవేత్త శశిభూషణ్ తమ కుటుంబ సతీ సమేతంగా ఈ విహారయాత్రలో పాల్గొన్నామని వారు తెలిపారు త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఎంతో ఆదరణ అభిమానంతో విహారయాత్రలో పాల్గొన్న వారందరినీ లోక్ భవన్ కు ఆహ్వానించి త్రిపుర రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రదేశాలను వాటి విశిష్టతను వివరించారని అన్నారు తెలుగు వారైనా తమపై ఎంతో ఆదరణఆ భిమానంతో ఆదిత్యాన్ని అందించారని పేర్కొన్నారు బహుమతులను కూడా అందజేశారని సమావేశ మందిరము లో అందరితో కలిసి తమ యోగక్షేమము సమాచారంను అడిగి తెలుసుకున్నారని తెలిపారు అనంతరం త్రిపుర గవర్నర్కు విహారయాత్రలో పాల్గొన్నవారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**నిజామాబాద్, విశాలభారతి:** రెంజల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో బుధవారం మాజీమంత్రి రాష్ట్ర ముఖ్య సలహాదారులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రెంజల్ మండలానికి చెందిన 126 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. అర్హులు ఎవరు కూడా దళారులకు ఆశ్రయించొద్దు అని అర్హులకు అభివృద్ధి ,సంక్షేమ పథకాలను అందించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది అని హితవు పలికారు.. ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చదివించాలని అందుకు తగిన చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తాము అని అన్నారు... ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు మోహన్ రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్, ఆయా గ్రామ సర్పంచులు తిరుపతి లలిత బుజ్జి, లచ్చవారి సుహాసిని నితిన్ ,జ్యోతి ,గయాసుద్దీన్, ధనుంజయ్, మాజీ మండల అధ్యక్షులు సాయిరెడ్డి, మహమ్మద్ జావిద్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ యాదవ్, వివిధ గ్రామల సర్పంచ్లు,ఉప సర్పంచ్లు ,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోటిగారి జగదీశ్వర్



**మర్పల్లి, విశాలభారతి:** యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటిగారి జగదీశ్వర్ (లడ్డు పటేల్)బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నీ సుప్రసిద్ధ క్షేత్రమైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఆయనకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం జగదీశ్వర్ మీడియాతో మాట్లాడుతూ.. లోక కల్యాణం కోసం, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ శ్రీవారిని వేడుకున్నట్లు తెలిపారు. మండల అభివృద్ధికి, యువత సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని, స్వామివారి ఆశీస్సులతో ప్రజా సేవలో మరింత ముందుకెళ్తానని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ వెంట విష్ణువర్ధన్ గౌడ్, విక్రమ్, రాజు నర్సింలు యాదవ్ తదితరులు శ్రీవారిని దర్శించుకున్నారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి



**మణుగూరు, విశాలభారతి :** మండల పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సమితి సింగారం గ్రామ పంచాయతీ పరిధిలోని పద్మశాలి సంఘం భవనంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దుస్సా సమ్మయ్య ఆధ్వర్యంలో భక్త మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో మార్కండేయ చిత్రపటానికి పూజలు నిర్వహించారు అనంతరం డాక్టర్ దుస్సా సమ్మయ్య మాట్లాడుతూ పద్మశాలి కుటుంబంలో మనం పుట్టడం గర్వకారణమన్నారు. మార్కండేయుడు చిన్న వయస్సులోనే శివభక్తితో సత్య ధర్మ మార్గంలో నడిచి మృత్యువును జయించిన మహానుభావుడు మార్కండేయుడి ఆదర్శాలు నేటి యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. పద్మశాలి కులం ఐక్యంగా నిలిచి విద్య, ఉపాధి, సామాజిక సేవల రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్,గౌరవ అధ్యక్షులు తుమ్మ లక్ష్మీనారాయణ,వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్వరపు రమేష్, ప్రధాన కార్యదర్శిలు కొలిపాక ప్రభాకర్, దాసరి విశేషం, గంగిశెట్టి శ్రీనివాస్, సిరిపురం కోటేశ్వరరావు, తాటి సత్యనారాయణ, యరం రత్నాకర్, దాసరి అనిల్ కుమార్,పద్మ బ్రాహ్మణుడు గుండారపు వెంకటేశ్వరరావు, కానూరి రామకృష్ణారావు, ఆమంచి సత్యనారాయణ, గోదారి రాజేశ్వరరావు ,కూచన మల్లేష్ ,జాగిరపు కనకయ్య, కూచన రవి, ఆడెపు శ్రీనివాస్, భోగి వెంకన్న , కుల బాంధవులు పాల్గొన్నారు.

## కల్టివేషన్ కేంద్రాన్ని సందర్శించిన వాణిజ్య విభాగం

**ఆర్గానిక్ ఉత్పత్తుల్లో వ్యాపార అవకాశాలపై అవగాహన**




**పాల్వంచ, విశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటానమస్) వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో ఈ రోజు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కలిసి పేట చెరువు గ్రామంలో ఉన్నటువంటి చరిత ఆర్గానిక్ కల్టివేషన్ అండ్ సోలార్ డ్రైయర్స్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆర్గానిక్ సాగు విధానాలు, రసాయన రహిత వ్యవసాయం, బయో ఎరువుల వినియోగం, అలాగే సోలార్ డ్రైయింగ్ పద్ధతుల ద్వారా విలువ జోడింపు ఎలా జరుగుతుందో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఆర్గానిక్ కూరగాయలు, పండ్లు, పౌడర్లు, ఇతర ఆహార ఉత్పత్తులను ప్రాసెస్ చేసి మార్కెట్‌కు ఎలా సిద్ధం చేస్తారో నిర్వాహకులు డి భీమన్న విద్యార్థులకు వివరించారు.ఈ సందర్శనలో ముఖ్యంగా ఆర్గానిక్ ఉత్పత్తుల్లో ఉన్న వ్యాపార అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆర్గానిక్ సాగు ద్వారా కేవలం పంటల ఉత్పత్తి మాత్రమే కాకుండా ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్, డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌ల ద్వారా విక్రయం వంటి రంగాలలో విస్తృతమైన ఉపాధి మరియు వ్యాపార అవకాశాలు ఉన్నాయని వాణిజ్యశాస్త్ర విభాగధిపతి పారెల్లి శ్రీనివాస్ తెలిపారు.

**గ్రామీణ యువత,మహిళలకు స్వయం ఉపాధి మార్గాలు**

సోలార్ డ్రైయర్స్, ఆర్గానిక్ పౌడర్లు, పికిల్స్, బయో ఎరువుల తయారీ వంటి కార్యక్రమాలు గ్రామీణ యువత మరియు మహిళలకు స్వయం ఉపాధి మార్గాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు.ఈ అధ్యయన పర్యటన ద్వారా విద్యార్థుల్లో వ్యవసాయ ఆధారిత వ్యాపారాలు స్థిరమైన అభివృద్ధి, గ్రామీణ ఆర్థికాభివృద్ధి పట్ల ఆసక్తి పెరిగిందని వాణిజ్య విభాగ అధ్యాపకులు తెలిపారు. ఇటువంటి క్షేత్రస్థాయి సందర్శనలు విద్యార్థులకు ప్రాయోగిక జ్ఞానం అందించి, భవిష్యత్తులో స్వయం ఉపాధి దిశగా ముందుకు నడిపిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగ అధ్యాపకులు బి రమేష్, దివ్య తేజ మరియు విద్యార్థులు పాల్గొని చరిత ఆర్గానిక్ కల్టివేషన్ నిర్వాహకులను అభినందించారు.

## అలీతలాబ్ లో గుర్రపు డెక్కను తొలగించండి

**హైదర్ నగర్ బిఆర్ఎస్ నేత ఏం ఏ ఖదీర్**




**శేరిలింగంపల్లి, విశాలభారతి:** హైదర్ నగర్ డివిజన్ లోని అలీ తలాబ్ చెరువు గురపు డెక్కను వెంటనే తోలగించాలని హైదర్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏంఏ కదీర్ కోరారు.ఈ మేరకు అల్విన్ కాలనీ సర్కిల్ 51 డిప్యుటీ కమిషనర్ చాముడేశ్వరుని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులో పరుచుకున్న గుర్రపు డెక్కతో దోమలు వృద్ధి చెంది వాటి బెడదతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాత్రులు పిల్లలు వృద్ధులు కంటిమీద కొనుక్కు లేకుండా వివిధ విష జ్వరాలతో బాధపడుతూ ఆసుపత్రులకు గురవుతున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గుర్రపు డెక్కన్ తొలగించి స్థానిక ప్రాంతాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన డిసి చాముండేశ్వరి వెంటనే అధికారులను ఆదేశించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ నివారించేందుకు కృషి చేయాలి




- మన్మధ కుమార్ సీఐ చౌటుప్పల్
- లైసెన్స్ లేకుండా వాహన నడిపితే 2సంవత్సరాల జైలు శిక్ష
- ప్రణీత్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి ఇన్స్పెక్టర్స్

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా త్రినిటీ విద్యాసంస్థలు ఏడు నుండి పదవ తరగతి బాల బాలికలకు జయశ్రీ వేడుకల మందిరంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అయినా ప్రణీత్ రెడ్డి,హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.తదనంతరం వారు మాట్లాడుతూ..విద్యార్థినీ విద్యార్థులకు 18 సంవత్సరాల తర్వాత లైసెన్స్ పొంది మాత్రమే వాహనం నడపాలని అప్పటివరకు వాహనం నడపరాదని నడిపిన యెడల వాహన యజమానికి తల్లిదండ్రులకు జరిమానాలతో పాటు రెండు సంవత్సరాల జైలు శిక్ష అనుభవించవలసి వస్తుందని, కావున మన తల్లిదండ్రులపై ప్రేమతో అయినా వాహనం నడపరాదని సెక్షన్లతో సహా వివరించారు.తదనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చౌటుప్పల్ సీఐ మన్మధకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా 30 సంవత్సరాల లోపు వారితోనే జరుగుతున్నాయని కావున విద్యార్థినీ విద్యార్థులు అందరూ తల్లిదండ్రులు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని,ఓవర్ టేక్ జాగ్రత్తగా చేయాలని రోడ్డు యొక్క సూచికలో చూపించిన స్పీడు నియంత్రణలో ఉండాలని ఫ్యామిలీతో కలిసి వేడుకలకు వెళ్ళినప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ నివారించేందుకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అతిథిగా గాంధీ గ్లోబల్ ట్రస్ట్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య మాట్లాడుతూ మనమందరం కలిసి వాహన ప్రమాదరహిత మండలంగా తీర్చి దిద్దుదామని దానికికావలసిన కార్యాచరణ త్రినిటీ విద్యార్థులే పోలీస్,మోటార్ వెహికల్ సిబ్బంది వారితో కలిసి ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో త్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల,త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు,సమన్వయకర్తలు మాలిక్,శివరాణి,శ్రీవాణి, శ్రీదేవి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పాతరికార్డులను పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం



**నిజామాబాద్, విశాలభారతి:**

ఇందల్ వాయి మండల కేంద్రంలోని గన్నారం గ్రామానికి చెందిన నాయిని లక్ష్మి గంగారం మేము 857. సర్వే నంబర్ భూమిని సాగు చేసుకుంటున్నట్టు కబ్జాలో సుమారు 30 సంవత్సరాల పాటు మేము ఈ భూమి ని సాగు చేసుకుంటున్నా విషయం గ్రామస్తులతో పాటు అధికారులకు కూడా స్పష్టంగా తెలుసు. నాట్ అదే గ్రామానికి చెందిన నాయిని సాయిలు, నాయిని మోహన్ ఆట్టి భూమి తమదేనంటూ ఇటీవల సర్వే కోసం దరఖాస్తు చేసుకున్నారు ఈ విషయంలో నాయిని సాయిలు నాయిని మోహన్ వద్ద సరైన ఆధారాలు లేవని వారి వద్ద ఉన్న పాత రికార్డు చెల్లవని రెవెన్యూ అధికారులు గ్రామస్తుల ముందు పోలీస్ మరియు మీడియా మిత్రుల ముందు వెల్లడించారు, భూమికి సంబంధించిన పట్టా పాస్బుక్ ఎవరి వద్ద ఉందో వారిదేనని ఆ భూమి అని నిబంధనల ప్రకారం స్పష్టంగా ఉందని ఏడి తెలిపారు. అయినా సరే నాయిని మోహన్ నాయిని సాయిలు 9.సార్లు సర్వే నిర్వహించారని గ్రామస్తులు తెలిపారు. వారి వద్ద ఎలాంటి ఆధారాలు కనిపించకపోవడంతో పాత రెవెన్యూ రికార్డులను కూడా మరొకసారి పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని అధికారులు అన్నారు. రికార్డులో ఏ విధంగా ఉంటే ఆ విధంగా సర్వే నంబర్ 857 భూమి పక్క పట్టాదారులు ఎవరు అని నిర్ధారించిన తర్వాత న్యాయం చేస్తామని ఎడి అన్నారు. ఈ భూ వివాదం గ్రామంలో చర్చనీయంగా మారింది. కొన్ని సంవత్సరాలుగా రెవెన్యూ అధికారులు ఘటన స్థలానికి వస్తు పోతూ ఉండడమే కానీ చేతిలో పట్టా పాస్ బుక్ సర్వే నంబర్ 857.భూమిలో కబ్జాలో ఉన్నవారికి కూడా న్యాయం చేయలేని స్థితిగతులలో అధికారుల వ్యవహారం, అట్టి సర్వే నంబర్ భూమి వద్ద ప్రతి పంట వేసే సమయములో పంటను కోసే సమయంలో కొందరు కావాలని రాజకీయ నాయకుల అండదండలతో రాజకీయ నాయకుల పేరు చెప్పి బెదిరింపులకు పాల్పడుతూ ఎలాగైనా ఎంతో కొంత డబ్బు ఇస్తే వెళ్లిపోదామని దురుద్వేగంతో మాభూమి వద్దకు వచ్చి గొడవలకు కారకులవుతున్న వారిపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని నాయిని లక్ష్మీ గంగారం అధికారులను వేడుకుంటున్నారు, న్యాయ సమేతంగా నిర్ణయం తీసుకోవాలని రెండు వైపులా ఉన్న రైతులు మరియు గ్రామ పెద్దలు గ్రామస్తులు కోరారు,

## అగ్నికి ఆహుతి అవుతున్న చేతికొచ్చిన పంటలు

**రెండు రోజుల్లో చేతికొచ్చిన కంది పంటలు బూడిద**



**మర్పల్లి, విశాలభారతి :**ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే తరుణంలో అగ్నిప్రమాదానికి గురికావడం తో రైతులు తీవ్రంగా నష్టోతున్నారు. ఆకతాయిల పని లేదా ప్రమాదవశాత్తు ప్రమాదాలు సంభవించి కళ్ళముందే చేతికొచ్చిన పంట బూడిద అవుతుంటే రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు ఇందుకు నిదర్శనం గత రెండు రోజులుగా జరగుతున్న సంఘటనలే ఆధారం. మండలంలోని సిరిపురం గ్రామ కౌలు రైతు మహేందర్, మర్పల్లి గ్రామానికి చెందిన రైతు బక్క అంద్రయ్య బాగు చేసిన కంది పంటలు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ అగ్నిప్రమాదంలో కోతకు సిద్ధంగా ఉన్న కంది పంట , మిషన్ కు వేద్దామని కోసిన పెట్టిన పంటలు ఖాళీ బూడిద అయ్యాయి. ఈ ప్రమాదాలు కొందరి ఆకతాయిల పని అవుతే మరికొన్ని ప్రమాదవశాత్తు జరుగుతుండడంతో రైతులు జాగ్రత్తలు తీసుకొని పంటలు కోత కోయాలని పలువురు సూచిస్తున్నారు.


## గ్రామీణ యువతలో క్రీడా చైతన్యం వెల్లువ

**ప్రధాన మంత్రి సంసద్ క్రీడా మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం**



**విశాలభారతి, అబ్దుల్లాపూర్మెట్:** భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కుంట్లూర్ గ్రామంలో నిర్వహించిన ప్రధాన మంత్రి సంసద్ క్రీడా మహోత్సవ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ క్రీడా మహోత్సవం ద్వారా పలు గ్రామాల్లో వివిధ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా కుంట్లూర్ క్రికెట్ గ్రౌండ్‌లో క్రికెట్ పోటీలు, తారామతి పేట గ్రామంలో కబడ్డీ పోటీలు, కోహెడ జెడ్పీహెచ్‌ఎస్ గ్రౌండ్‌లో ఖోఖో పోటీలు, అలాగే గురుకుల్ విద్యాపీఠ్, ఇబ్రహీంపట్నంలో వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఇలాంటి క్రీడా మహోత్సవాలు గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం క్రీడాకారులకు అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్‌తో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు, క్రీడాభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బలిజగూడ గ్రామంలో నూతన పాలకవర్గం తొలి గ్రామసభ



**విశాల భారతి, అబ్దుల్లాపూర్మెట్:** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం బలిజగూడ గ్రామంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ఆధ్వర్యంలో తొలి గ్రామసభను ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామసభకు గ్రామ సర్పంచ్ బిజెపి ఉప్పు మాధవి నవీన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలు, మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై గ్రామసభలో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఉప్పు మాధవి నవీన్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే నూతన పాలకవర్గం లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు నరేష్‌తో పాటు గ్రామ వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బూతు కమిటీలే పార్టీకి బలం

**బిజెపి జిల్లా ఇన్చార్జ్ నందనం దివాకర్**




**సికింద్రాబాద్, విశాలభారతి:** బిజెపికి పోలింగ్ బూతులే బలమని మహంకాళి జిల్లా బిజెపి ఇంచార్జ్ నందనం దివాకర్ అన్నారు.బౌద్ధనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సాయిప్రసాద్ గౌడ్ అధ్యక్షతన పార్సిగుట్టల నిర్వహించిన సమావేశమునకు విచ్చేసి తెలపడం జరిగింది. బూత్ అభియాన్ లో భాగంగా ఈ నెల రోజుల్లో డివిజన్లోని అన్ని పోలింగ్ బూత్ వారిగా 20 మంది సభ్యులను సభ్యులుగా చేర్చి బూత్ కమిటీని పూర్తి చేయాలని నందనం దివాకర్ అన్నారు. ఖేల్ భారత్ లో భాగంగా రేపు ఎల్బీ స్టేడియంలో జరుగు ప్రారంభోత్సవానికి డివిజన్ నుండి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నందనం దివాకర్ అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బౌద్ధ నగర్ డివిజన్ లో బిజెపి జెండా ఎగురవేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ అన్నారు. మాజీ కార్పొరేటర్ స్వరూపగౌడ్ మాట్లాడుతూ డివిజన్లో తన హయాంలో 25 కోట్ల బడ్జెట్ తో డివిజన్ ను ముందు ఉంచాన ని అన్నారు. సమావేశంలో డివిజన్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయడం జరిగింది. ఈ సమావేశంలో నేతి సత్యనారాయణ, పురుషోత్తం ముదిరాజ్, దేశ బోయిన రఘు,సారధి సాగర్,భాస్కర్ గౌడ్, ఉమాపతి,కృష్ణ మాదిగ, శ్యాం ముదిరాజ్, జయంత్, కొమరయ్య, ఆర్.నర్సింగ్,అరవింద్, నాగరాజు,ప్రమోద్, సంపత్, నీలేష్, గజరాజు పాల్,సుబ్బారావు, లింగం, సత్యనారాయణ యాదవ్, డి.రాజు, బబ్లు, గిరి, బిక్షపతి, రూప్ సాయి, సాయినాథ్ ముదిరాజ్, సాయి ప్రసాద్, దీపక్, ఉమాపతి, నవీన్, బాలయ్య, సరిత సుశీల, ప్రభావతి, పద్మ, బొట్టు లక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొనడం జరిగింది.

## మా కళాశాలలో చేరండి నైపుణ్యాలను పెంచుకోండి

**పాల్వంచ, విశాలభారతి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), పాల్వంచ క్యాంపెయినింగ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాల, ములకలపల్లిలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ అధ్యాపకులు, సిబ్బంది జూనియర్ కళాశాల విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా ములకలపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్పన మరియు అధ్యాపక సిబ్బంది సహకారంతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ తరపున దేవసాని రమేష్, పొట్లపువ్వు శ్రీనివాసరావు, కోటగిరి రాంబాబు, షేహా నాజ్ ఖాన్ పాల్గొని కళాశాలలో అందుబాటులో ఉన్న ఆధునిక వసతులు, సౌకర్యాల గురించి విద్యార్థులకు విపులంగా వివరించారు. కళాశాలలో ఉన్న డిజిటల్ లైబ్రరీ, కంప్యూటర్ మరియు సైన్స్ ల్యాబొరేటరీలు, విస్తృత క్రీడా ప్రాంగణం, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ యూనిట్లు, బాలురు-బాలికల హాస్టల్ సదుపాయాలు తదితర మౌలిక వసతులు ఎంతో అభివృద్ధి చెందినవని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్య పూర్తయిన అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), పాల్వంచలో చేరితే ఉన్నత విద్యలో మెరుగైన అవకాశాలు, శీఘ్ర ప్రగతి సాధించవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రచార పోస్టర్లను ఆవిష్కరించడంతో పాటు కళాశాల పాంప్లెట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ములకలపల్లి విద్యార్థులు, టీచింగ్ మరియు నాన్‌టీచింగ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలపై ముఖ్య సమావేశం

- ముఖ్య అతిథిగా మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం
- సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి

**మేడ్చల్, విశాలభారతి:**



ఈ ప్రాంతాన్ని దోచుకున్న దొంగలకు బుద్ధి చెప్పాలి. అన్ని వార్డులను కైవసం చేసుకునేలా కార్యకర్తలు కష్టపడాలి రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, మేడ్చల్ నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలను గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా అందిస్తామని రాష్ట్ర మంత్రి వర్యులు,మేడ్చల్ జిల్లా మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం అలియాబాద్ మున్సిపాలిటీలోని శుభం గార్డెన్‌లో మూడుచింతలపల్లి, అలియాబాద్, ఎల్లంపేట్ మున్సిపాలిటీలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,నక్క ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానిదేనని అన్నారు. ఎన్నికల హామీల మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ముఖ్యమంత్రి సహాయ నిధి, గృహజ్యోతి పథకం, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ వంటి పథకాలతో పాటు మున్సిపాలిటీల్లో కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. దోపిడీదారులను తరిమికొట్టాలి వజ్రేష్ యాదవ్ ఇక్కడి ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చి ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోకుండా ఈ ప్రాంతాన్ని దోచుకున్న దోపిడీదారులకు తగిన బుద్ధి చెప్పాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ధనబలంతో ఓటర్లను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్న పగటి వేషధారులను ప్రజలు తిరస్కరించాలని ఆయన కోరారు. మూడు మున్సిపాలిటీల్లో మెజారిటీ వార్డులను కైవసం చేసుకుని చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబులకు కానుకగా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పిసర మైపాల్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా యాదవ్, మేడ్చల్ నియోజకవర్గ ఏ, బి అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, వేముల మహేష్ గౌడ్, అలియాబాద్ అధ్యక్షులు తుంకి రమేష్, ఎల్లంపేట్ మున్సిపల్ అధ్యక్షులు విఘ్నేశ్వర రెడ్డి, మూడు చింతలపల్లి అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒక నిర్లక్ష్యపు చర్య జీవితాంతం బాధ మిగిలిస్తుంది




- ప్రమాదాల నివారణకు అందరం కలిసి పనిచేద్దాం
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**విశాలభారతి, గోదావరిఖని:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు సురక్షితమైన ప్రయాణ వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి ప్రజలందరూ కలిసి పనిచేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్,అలైవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మంచిర్యాల డీసీపీ కార్యాలయంలో, మంచిర్యాల డీసీపీ శ్రీ ఎగ్గడి భాస్కర్ అధ్యక్షతన మీడియా అవుట్‌రీచ్ డే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా అరైవ్-అలైవ్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, వాహనదారులు ఇంటి నుంచి బయలుదేరి సురక్షితంగా గమ్యాన్ని చేరి తిరిగి క్షేమంగా ఇంటికి చేరుకోవాలనే ప్రధాన లక్ష్యంతోనే ఈ అరైవ్,అలైవ్ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పాటించడం వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాకుండా సమాజానికి సంబంధించిన అంశమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తే గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.హెల్మెట్ ప్రాముఖ్యత అందరికీ తెలిసినప్పటికీ, దాన్ని ధరించకపోవడమే అనేక ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల కొందరు ప్రాణాలు కోల్పోతుంటే, మరికొందరు శాశ్వత అంగవైకల్యంతో జీవితాంతం బాధపడాల్సి వస్తోందన్నారు. అందరం కలిసి అరైవ్,అలైవ్ లక్ష్యంగా ప్రమాదాల నివారణ,సురక్షిత ప్రయాణం, క్షేమంగా గమ్యం చేరే వాతావరణాన్ని ఏర్పాటు చేద్దామని పిలుపునిచ్చారు.అనంతరం అధికారులు కలిసి అరైవ్,అలైవ్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు ప్రమోద్ రావు, అశోక్, శ్రీలత,నరేష్ కుమార్,ఎస్సైలు పాల్గొన్నారు.

## వయో వృద్ధుల కోసం అందుబాటులో డే కేర్ సెంటర్



- ప్రారంభోత్సవం చేసిన ప్రభుత్వ సలహాదారు, కలెక్టర్

**నిజామాబాద్, విశాలభారతి:**

వయో వృద్ధుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ దేశంలోనే మరెక్కడా లేనివిధంగా తెలంగాణాలో తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణామ్ కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టిందని, ఇందులో భాగంగా ఆయా జిల్లాలలో వృద్ధుల కోసం డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తోందని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. నిజామాబాద్ నగరంలోని రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో వృద్ధుల కోసం నూతనంగా నెలకొల్పిన డేకేర్ సెంటర్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి బుధవారం లాంచనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో వృద్ధుల సంక్షేమం అత్యంత కీలకమని, వృద్ధులకు ఆరోగ్య సంరక్షణ, మానసిక ఆత్మస్థైర్యం పెంపొందించడం, గౌరవప్రదమైన జీవన విధానం కల్పించాలనే సదాశయంతో ప్రభుత్వం డే కేర్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. వార్ధక్య దశకు చేరుకున్న తల్లిదండ్రులను పిల్లలు నిర్లక్ష్యం చేయకుండా వారి పట్ల ప్రేమ, ఆప్యాయతలతో వ్యవహరించాలని హితవు పలికారు. ఈ విషయమై ప్రభుత్వం కూడా సానుకూల దృక్పథంతో పలు కీలక నిర్ణయాలను తీసుకుందని, తల్లిదండ్రుల ఆలనాపాలనను పట్టించుకోని ఉద్యోగుల జీతాల నుండి కొంత మొత్తాన్ని తల్లిదండ్రులకు చెల్లిస్తామని ఇటీవలే ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమం సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారని గుర్తు చేశారు. వృద్ధులకు ఆరోగ్య సేవలు అందించే వైద్యులు కూడా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, అవసరం మేరకు వారికి ఔషధాలు ప్రిస్క్రైబ్ చేయాలని హితవు పలికారు. కాగా, రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సేవలను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ప్రశంసిస్తూ, తన కోటా నిధుల నుండి రూ. 15 లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, డి.సి.సి.బి మాజీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా మహిళా సంక్షేమ అధికారిణి రసూల్ బీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి రాజశ్రీ, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్, కోశాధికారి కరిపే రవీందర్, కార్యదర్శి గోక అరుణ్ బాబు,దయానంద్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకుడు పండరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు ఖని ఆర్టీసీ సిద్ధం

**విశాలభారతి, గోదావరిఖని:**

గోదావరిఖని పట్టణ ప్రాంత ప్రజలకు గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ నుండి 21012026 బుధవారం ఉదయం 5:30 గంటలకు మరియు 11 గంటలకు గోదావరిఖని బస్టాండ్ నుండి ఎక్స్ప్రెస్ బస్సు మేడారంకు జాతరకు ఏర్పాటు చేయడం జరిగింది.అలాగే మేడారం నుండి ఉదయం 11 గంటలకు మరియు సాయంత్రం 4 గంటలకు బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని. కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం. చేసుకోవాల్సిందిగా గోదావరిఖని డిపో మేనేజర్ ఎం. నాగభూషణం తెలిపారు.

## మహేష్ కుమార్ గౌడ్‌ని కలిసిన కొత్తపల్లి సర్పంచ్



**నిజామాబాద్, విశాలభారతి:** మాక్లూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామానికి... ఈరోజు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని బుధవారం రోజున మాక్లూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ రత్నకుమారి భరత్ నిజామాబాద్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు వారిని గ్రామం డెవలప్మెంట్ గురించి నిధులు గ్రామ అభివృద్ధి కోసం మీ అంతు కృషి చేయాలని పిసిసి మహేష్‌కుమార్ గౌడ్‌ని అడగడం జరిగినది వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామానికి నా యంతు గ్రామ అభివృద్ధి కోసం నిధులు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేములపల్లి రత్నకుమారి. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భరత్, వార్డ్ నెంబర్ విట్టల్. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## జనార్ధన్ వర్మకు సన్మానం



**కోదాడ, విశాలభారతి:** సూర్యాపేట జిల్లా పెరిక కుల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పత్తిపాక జనార్ధన్ వర్మను బుధవారం కోదాడలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని 22వ వార్డుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడైన జనార్ధన్ వర్మకు జిల్లా స్థాయి బాధ్యతలు దక్కడం పట్ల కుల పెద్దలు, పార్టీ శ్రేణులు, మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వార్డు నాయకులు ఆయనను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కుల బాంధవులందరినీ కలుపుకొని సంఘ పటిష్టతకు కృషి చేస్తానని ఈ సందర్భంగా జనార్ధన్ వర్మ పేర్కొన్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ రహీం, తొగరు మధు, సైదులు, వెంకట్ రావు, చలమారెడ్డి, వీరారెడ్డి, రాఘవయ్య, శ్రీనివాసరెడ్డి , గుడిమెట్ల వెంకటేశ్వర్లు, గోపిరెడ్డి, తిమ్మారెడ్డి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎండి అబ్బాస్ అలీ కుటుంబాన్ని పరామర్శ



**దేవరుప్పుల, విశాలభారతి:** దేవరుప్పుల మండలం ధర్మ గడ్డ తండా గ్రామానికి చెందిన ఎండి పాష తండ్రి అబ్బాస్ అలీ (75 సం"రాలు) కొద్ది సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ, మృతి చెందారు. ఈ సందర్భంగా సింగరాజుపల్లి గ్రామస్తులు అబ్బాస్ అలీ నివాసానికి చేరుకుని పూలదండలతో సత్కరించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ముస్లిం సోదరుల పద్ధతి ప్రకారం నవాజ్ మరియు వారి పద్ధతుల ప్రకారం కార్యక్రమాన్ని నిర్వహించి ముగించారు. ఈ కార్యక్రమంలో కత్తుల సోమిరెడ్డి, కొమ్ము రాములు, వడ్లకొండ పద్మయ్య, గోపాల్ దాస్ మల్లేష్, మేకపోతుల నరసింహ, గడ్డం రాజు, రాపాక రోషాలు, గర్దాస్ దామోదర్, కొండ చిన్న మల్లారెడ్డి, దూలం కనకయ్య, మందుగులోజు పరమాత్మ చారి, విక్రమ్ యాదవ్, గార్లతోపాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి: డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ, విశాలభారతి** కోదాడ పట్టణంలో పట్టణ, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించడం, ఈ కార్యక్రమం నందు కోదాడ డివిజన్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ సీఐ శివ శంకర్, మోటార్ వెహికల్ ఆర్టిసి డివిజన్ మేనేజర్, పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమమే అరైవ్ అలైవ్ అని దీనిని పోలీస్ శాఖ తరపున విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పిస్తామని తెలిపారు.

## గురుకుల స్టడీ మెటీరియల్ అందజేత

**మేడి హరికృష్ణ ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్**



**మునుగోడు, విశాలభారతి:** రత్తిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అండగా నిలిచింది. ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న గ్రామీణ విద్యార్థుల కోసం సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ బుధవారం ఉచితంగా స్టడీ మెటీరియల్ మరియు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ, పేద విద్యార్థులు ఉన్నతమైన విద్యను అభ్యసించేలా ప్రోత్సహించడమే ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో గురుకుల పాఠశాలల్లో సీటు సాధించడం ఎంతో కీలకమని, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో ఈ మెటీరియల్‌ను అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నంద్యాల నర్సిరెడ్డి, ఉపాధ్యాయురాలు అయిషా సుల్తానా, అంగన్వాడి టీచర్ మంగమ్మ, మరియు విద్యానిర్విజ్ఞ ఫౌండేషన్ అధ్యక్షుడు బోల్గురి ముఖేష్, మాజీ సర్పంచ్ రాజేష్ గౌడ్, గాదె జగదీష్, శివరాజు, బొలుగురి మహేందర్, రాకేష్, జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి





**ఆర్మూర్ ,విశాలభారతి :**

ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని అంగడి బజార్ వద్ద టి యు ఎఫ్ ఐ డి సి నుండి 19.62 కోట్లు. అమృత్ 2.0 నుండి 43 కోట్ల రూపాయలు నిధులతో సిమెంటు రోడ్లు. మురికి కాలువలు . రక్షిత మంచినీటి సరాపార నూతన నిర్మాణం కొరకై పంచాయతీరాజ్. గ్రామీణ అభివృద్ధి. గ్రామీణ నీటి సరఫరా. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.గోదావరి పుష్కరాలకు బాసర నుంచి భద్రాచలం వరకు అన్ని పుష్కర ఘాట్లను అభివృద్ధి చేస్తామని తెలిపారు .

**రానున్న పుష్కరాలకు నిధులిస్తాం**

రానున్న పుష్కరాలకు సైతం సమ్మక్క సారక్క జాతకు కేటాయించినట్లుగానే నిధులు కేటాయించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తామని . ఈ ప్రాంతంలోని దేవాలయాలను అభివృద్ధి పరుస్తామన్నారు. పట్టణ గ్రామాల అభివృద్ధికి కేంద్రం సహకరించాలన్నారు. ఉపాధిహామీ పనులను తగ్గించకుండా 100 రోజులైనా పని కల్పించి నిధులను కేంద్రం భరించాలన్నారు.

**అరైవ్ అలైవ్ హెల్మెట్ల పంపిణీ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోం మంత్రిత్వ శాఖను స్వయంగా తానే పర్యవేక్షిస్తూ యువత ఉన్నత లక్ష్యంగా అడుగులు వేస్తున్నారన్ 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహనలు కల్పిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా తలపైన హెల్మెట్ ధరించాలని. ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి తన సొంత ఖర్చులతో హెల్మెట్లను ఉచితంగా ద్విచక్ర వాహనాలను నా చేతుల మీదుగా అందించడం ఎంతో గొప్ప కార్యక్రమం అని. ప్రత్యేక అభినందనలు తెలిపారు.ప్రాణం ఉంటే అన్ని సాధించవచ్చునని, వేగం వద్దు ప్రాణం ముద్దని. తన కొరకు ఇంటి వద్ద భార్య పిల్లలు ఎదురు చూస్తారని వారిని మనసులో ఉంచుకొని వేగాన్ని పోకుండా నెమ్మదిగా ద్విచక్ర వాహనాలు నడపాలని తెలిపారు.

**మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగుర వేయాలి**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపగడపకు నాయకులు కార్యకర్తలు సైనికుల్లా వెళ్లి ప్రజలకు వివరించాలని.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 36 వార్డులకు గాను 30 వార్డులు కాంగ్రెస్ పార్టీ గెలిచి మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలని మంత్రి తెలిపారు.

**గెలిచే వారికే కౌన్సిలర్ సీట్లు**

ప్రతి వార్డులో ముగ్గురు చొప్పున పేర్లు అధిష్టానానికి పంపుతున్నామని అధిష్టాన నిర్ణయమే అందరి లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్ ఇచ్చిన వ్యక్తులే కౌన్సిలర్ గా నిల్చోలని మిగతా ఇద్దరు నిలుచున్న వ్యక్తిని గెలిపించుకొని రావాలని. పార్టీలో పాత కొత్త తేడా లేకుండా అందరూ ఒక తాటిపై ఒక్కరిని వార్డులలో నిల్చబెట్టి గెలిపించుకునే విధంగా ముందుకు కొనసాగాలన్నారు.

**నూతన సర్పంచులను సన్మానించిన మంత్రి**

గత పంచాయతీ ఎలక్షన్లో కాంగ్రెస్ సర్పంచులుగా గెలిచిన నూతన సర్పంచులను శాలువ పూలమాలలతో మంత్రి సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులకు గ్రామ అభివృద్ధి అవగాహన సదస్సు నిర్వహిస్తామని. ప్రతి సర్పంచ్ అందులో పాల్గొని గ్రామంలో గల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో గ్రామాన్ని పట్టణానికి ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా సర్పంచులు పనులు కొనసాగించాలని . గెలిచిన సర్పంచ్ గ్రామంలోని ఉండి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలనే తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ సాయిబాబా గౌడ్, మున్సిపల్ ఇంచార్జ్ కలెక్టర్. ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాల్వియా. శ్రావణి. డిప్యూటీ తహసిల్దార్ సుజాత. యామాద్రి భాస్కర్, సంజయ్ సింగ్ బబ్లు, పోచన్న . అన్ని శాఖల అధికారులు .కాంగ్రెస్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చరిత ఆర్గానిక్ కల్టివేషన్ కేంద్రాన్ని సందర్శించిన వాణిజ్య విభాగం

**ఆర్గానిక్ ఉత్పత్తుల్లో వ్యాపార అవకాశాలపై అవగాహన**



**పాల్వంచ విశాలభారతి:** పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటానమస్) వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో ఈ రోజు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కలిసి పేట చెరువు గ్రామంలో ఉన్నటువంటి చరిత ఆర్గానిక్ కల్టివేషన్ అండ్ సోలార్ డ్రైయర్స్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆర్గానిక్ సాగు విధానాలు, రసాయన రహిత వ్యవసాయం, బయో ఎరువుల వినియోగం, అలాగే సోలార్ డ్రైయింగ్ పద్ధతుల ద్వారా విలువ జోడింపు ఎలా జరుగుతుందో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఆర్గానిక్ కూరగాయలు, పండ్లు, పౌడర్లు, ఇతర ఆహార ఉత్పత్తులను ప్రాసెస్ చేసి మార్కెట్‌కు ఎలా సిద్ధం చేస్తారో నిర్వాహకులు డి భీమన్న విద్యార్థులకు వివరించారు. ఈ సందర్శనలో ముఖ్యంగా ఆర్గానిక్ ఉత్పత్తుల్లో ఉన్న వ్యాపార అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆర్గానిక్ సాగు ద్వారా కేవలం పంటల ఉత్పత్తి మాత్రమే కాకుండా ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్, డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌ల ద్వారా విక్రయం* వంటి రంగాలలో విస్తృతమైన ఉపాధి మరియు వ్యాపార అవకాశాలు ఉన్నాయని వాణిజ్యశాస్త్ర విభాగధిపతి పారెల్లి శ్రీనివాస్ తెలిపారు. సోలార్ డ్రైయర్స్, ఆర్గానిక్ పౌడర్లు, పికిల్స్, బయో ఎరువుల తయారీ వంటి కార్యక్రమాలు గ్రామీణ యువత మరియు మహిళలకు స్వయం ఉపాధి మార్గాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు.ఈ అధ్యయన పర్యటన ద్వారా విద్యార్థుల్లో వ్యవసాయ ఆధారిత వ్యాపారాలు స్థిరమైన అభివృద్ధి, గ్రామీణ ఆర్థికాభివృద్ధి పట్ల ఆసక్తి పెరిగిందని వాణిజ్య విభాగ అధ్యాపకులు తెలిపారు. ఇటువంటి క్షేత్రస్థాయి సందర్శనలు విద్యార్థులకు ప్రాయోగిక జ్ఞానం అందించి, భవిష్యత్తులో స్వయం ఉపాధి దిశగా ముందుకు నడిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగ అధ్యాపకులు బి రమేష్, దివ్య తేజ మరియు విద్యార్థులు పాల్గొని చరిత ఆర్గానిక్ కల్టివేషన్ నిర్వాహకులను అభినందించారు.

## 327 ఐఎన్‌టీయూసీ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**మునుగోడు, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ,డైరీ నీ మునుగోడు సబ్ డివిజన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యోగుల సంఘం 327 జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి సమ్మిరెడ్డి , మునుగోడు ఏడిఈ అశోక్ కుమార్, ఏఈ నరేందర్ రెడ్డి , 327 యూనియన్ సెక్షన్ లీడర్ పెరుమాండ్ల నరసింహ , యూనియన్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఏడిఈ అశోక్ కుమార్,ఏఈ నరేందర్ రెడ్డి లకు డైరీ అందజేశారు.. విద్యుత్ ఉద్యోగుల సంఘం 327 యూనియన్ ప్రతి కార్మికునికి అండగా ఉంటుందని అన్నారు..ఈ కార్యక్రమములో నల్లగొండ డివిజన్ జనరల్ సెక్రటరీ పాండు,స్వామి రెడ్డి,అనిల్,బిక్షం,ముత్యం,నాగయ్య,రాజబాబు, సాయిరాం, జోష్న, రాంప్రసాద్ రెడ్డి,సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బుడ్డగూడెం పాఠశాలకు జిల్లాస్థాయి బెస్ట్ స్కూల్ అవార్డు



**బూర్గంపాడు, విశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి 2025-2026 సంవత్సరానికి గాను స్వచ్ఛ మరియు హరిత విద్యాలయ రేటింగ్ కార్యక్రమంలో బూర్గంపాడు మండలంలోని ఎం పీ యు పీ ఎస్ బుడ్డగూడెం ప్రాథమిక పాఠశాలకు బెస్ట్ స్కూల్ అవార్డుకు ఎంపికైనందుకు పాఠశాల సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ అవార్డును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం తన కార్యాలయంలో అధికారికంగా ప్రదానం చేయాగ ప్రైమరీ లెవెల్‌లో పరిశుభ్రత, పచ్చదనం, విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించడంలో ప్రతిభ చూపినందుకుగాను ఈ పాఠశాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక పట్టినగర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయరాలు ఉషారాణి, బుడ్డగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. ఈశ్వర్,మధు పాల్గొని అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాఠశాలల్లో స్వచ్ఛత, హరిత వాతావరణం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతుందని, ఇలాంటి కార్యక్రమాల్లో అన్ని పాఠశాలలు భాగస్వాములవ్వాలిని సూచించారు. ఈ అవార్డుకు ఎంపికైనందుకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## అమ్దాపూర్‌లో కుక్కల విహారం

- **భయాందోళనలో గ్రామస్థులు**
- **చికెన్ సెంటర్ల నిర్వాహకులు వ్యర్థాలను రోడ్డు పైన**



**మొయినాబాద్, విశాలభారతి:** మండల పరిధిలోని అమ్దాపూర్ గ్రామంలో వీధి కుక్కల విపరీత పెరుగుదలతో గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. గ్రామంలో రోజు రోజుకు కుక్కల సంఖ్య పెరుగుతుండటంతో రోడ్లపై నడిచే ప్రజలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామంలో ఉన్న చికెన్ సెంటర్ల నిర్వాహకులు వ్యర్థాలను (వేస్ట్) నేరుగా రోడ్లపై పడేయడం వల్ల వీధి కుక్కలు గుంపులుగా చేరుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితి వల్ల ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో రోడ్లపై వెళ్లే వారు కుక్కల దాడి భయంతో బయటకు రావడానికి కూడా వెనుకాడుతున్నారని స్థానికులు తెలిపారు. ఇప్పటికే పలువురు గ్రామస్థులు సంబంధిత పంచాయతీ, పాలన అధికారులకు ఫిర్యాదులు చేసినా సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చికెన్ సెంటర్ల వ్యర్థాల నిర్వహణపై పర్యవేక్షణ లేకపోవడం, వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టకపోవడం వల్ల పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని వారు పేర్కొన్నారు. గ్రామంలో తక్షణమే వీధి కుక్కల నియంత్రణ చర్యలు, చికెన్ సెంటర్లపై కఠిన నిబంధనలు అమలు చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఏదైనా అపరిహార్య ఘటన జరిగితే దానికి అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి, ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ను ప్రారంభించిన ఉబ్బు వెంకటయ్య

**చౌటుప్పల్, విశాలభారతి:** పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో ఆ వార్డుకు సంబంధించిన విద్యుత్ ట్రాన్స్ఫారం ను చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతుల మీదుగా నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫారం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్,12వ వార్డుకు సంబంధించిన నాయకులు మరియు వివిధ వార్డు సంబంధించిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## యూరియా బ్రాంచ్ సబ్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే



- **ఎల్కపల్లి గ్రామంలో రాయితీ పై వ్యవసాయ యంత్ర పరికరాలు**
- **రామగుండం నియోజవర్గానికి సుమారు 23 లక్షల విలువగల యంత్ర పరికరాలు రైతులకు పంపిణీ**

**విశాలభారతి, రామగుండం:** రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ చేతుల మీదుగా రామగుండం నియోజవర్గ రైతు సోదరులకు యంత్ర పరికరాల పంపిణీ చేసారు. అదేవిధంగా ఎల్కపల్లి గ్రామం లో నూతనంగా యూరియా బ్రాంచ్ సబ్ సెంటర్ను ప్రారంభించారు.ఎల్కపల్లి, గుంటూరు పల్లి మరియు లక్ష్మీపూర్ ప్రాంత వ్యవసాయ ఇతర పంట సాగు రైతులు గతంలో యూరియా కొరకు కన్నాల మరియు కమాన్ పూర్ వెళ్లి తీసుకెళ్లడం జరుగుతుండేది. అని ఇప్పుడు ఈ నూతన సబ్ సెంటర్ ద్వారా ఈ గ్రామాలకు నేరుగా నిరంతరంగా యూరియా అందించుటకు పాలకుర్తి వ్యవసాయ శాఖ వారు బ్రాంచ్ లైసెన్సు నూతనంగా జారీ చేసినారు అని తెలిపారు. ఈ ఏడు వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పున: ప్రారంభించింది, కొన్నేళ్లుగా 7 సంవత్సరాలు నిలిచిపోయిన ఈ పథకాన్ని పునరుద్ధరిస్తూ వ్యవసాయ పరికరాలను పై 50 శాతం రాయితీతో అందించాలని నిర్ణయించింది అందులో భాగంగా బుధవారం ఎల్కపల్లి గ్రామంలో నియోజకవర్గ రైతులకు రోటావేటర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, కల్టివేటర్లు, పవర్ టిల్లర్లు, వరి గడ్డి కోత యంత్రాలు, కలుపు తీసే యంత్రాలు రామగుండంఎమ్మెల్యే చేతులు మీదుగా అందించారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద సుమారు 15 రకాల యంత్రాలను రైతులకు అందుబాటులోకి ప్రభుత్వం తీసుకొచ్చింది ఇంకా ఎవరైనా రైతు సోదరులు కావాలంటే వ్యవసాయ శాఖ కార్యాలయం లో సంప్రదించగలరు. అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే వెంట , ఏ .ఎం .సి చైర్మన్ రామగుండం గాలిపెల్లి తిరుపతి , ఇరువురు సర్పంచులు జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్ , పెద్దపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనాథ్, పాలకుర్తి వ్యవసాయ అధికారి బండి ప్రమోద్, రామగుండం వ్యవసాయ అధికారి (ఇంచార్జ్ అంతర్గాం మండలం) కొప్పుల ప్రకాష్ , రామగుండం నియోజకవర్గ ఏఈఓ లు మరియు అధిక సంఖ్యలో రైతులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చూసుకోవాలి



- **ఉబ్బు వెంకటయ్య మార్కెట్ కమిటీ చైర్మన్**
- **పనిముట్లతో వ్యవసాయ ఖర్చు తగ్గుతుంది**
- **ఆకుల ఇంద్రసేనారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్**

**చౌటుప్పల్, విశాలభారతి:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్కెవివై)పథకం కింద 50 శాతం రాయితీ ద్వారా మంజూరైన యంత్ర పరికరాలను, బుధవారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతుల మీదుగా లబ్ధి దారులకు అందజేయడం జరిగింది. అందులో భాగంగా చౌటుప్పల్ మండలానికి సంబంధించి ఎనిమిదిన్నర లక్షల మరియు నారాయణపూర్ మండలంలో నాలుగున్నర లక్షల రాయితీకి సంబంధించిన వివిధ పనిముట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ... ప్రభుత్వం అందించే పథకాలను వ్యవసాయ రైతుల సద్వివినియోగించుకోవాలని,గతంలో యంత్ర పరికరాలు లేక మనుషుల ద్వారా వ్యవసాయం చేయటం ద్వారా ఎక్కువ పనిభారం పడేది..ఈ యంత్ర పరికరాల వలన పనిభారం తగ్గుతుందన్నారు. ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ..పనిముట్లతో ఆధునిక వ్యవసాయం చేసి ఖర్చు తగ్గించుకొని అధిక దిగుబడులు పొందవచ్చు కావున రైతులు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ పథకాలను ఖచ్చితంగా ప్రతి రైతు ఉపయోగించుకోవాలన్నారు.అదే విధంగా రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు పెరిగి వ్యవసాయం ఎక్కువ అయినది దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని పథకాలు అమలులోకి తెస్తుందని తెలిపారు.సహాయ వ్యవసాయ సంచాలకులు భువనగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో పంట అవశేషాలను వరి పత్తి కంది మొదలగు పంటల అవశేషాలను తగలబెట్టేవారు..ఇలా తగలబెట్టడం వల్ల భూసారం తగ్గుతుందని కావున ఈ ఆధునిక యంత్ర పరికరాలైన (రోటవేటర్,మల్టి క్రాప్ షెడ్డర్) ఉపయోగించి భూమిలో కలియ దున్నటం వలన సేంద్రియ కర్బనం పెరిగి అధిక దిగుబడులు పొందవచ్చనీ అన్నారు.ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండలంలోనీ దామెర సర్పంచ్ సాతిరి శ్రీధర్,ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నరసింహ,మహ్మదాభాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్య,చిమిర్యాల సర్పంచ్ ఉప్పల రమేష్,లచ్చమ్మగూడెం సర్పంచ్ తోటకూర శంకర్,ఉప సర్పంచ్ దామెర,ఉప సర్పంచ్ మల్కాపూర్,వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్లు,యంత్ర పరికరాల లబ్ధిదారులు,రైతులు,డీలర్ లు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ జామ్.. కనిపించని ట్రాఫిక్ పోలీసులు

- **కీసర జీహెచ్ఎంసీ సర్కిల్ అయిన మారని కీసర ప్రజలకు తప్పని ట్రాఫిక్ ఇబ్బందులు**
- **ఫుట్ పాత్ ఆక్రమణలు,రోడ్లపైనే వాహనాలు పార్కింగ్**

**కీసర, విశాలభారతి :** కీసర ప్రధాన కూడలిలో ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య పెరిగి పోతుంది.ఆదివారం అయితే చాలు ఇంకా కీసర ప్రధాన కూడలిలో ట్రాఫిక్ సమస్య మరింత పెరిగిపోతుంది.కనిపించిన ట్రాఫిక్ పోలీసులు ఓ పక్క రోడ్డు సేఫ్టీ అని మాసోత్సవాలు చేస్తున్నారు కానీ ట్రాఫిక్ పై మాత్రం ట్రాఫిక్ పోలీసులు దృష్టి పెట్టడం లేదు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి ఆలయానికి వెళ్లాలంటే భక్తులు అంత తమ తమ సొంత వాహనలతో కీసర మీదుగా వెళ్లాల్సిందే.ఇలాంటి సమయంలోనే కీసరలో రోజు రోజుకి ట్రాఫిక్ సమస్య పెరుగుతూ వస్తుంది.ఉదయం సమయంలో కళాశాలకి వెళ్ళే విద్యార్థులు బస్సు ఎక్కడానికి వచ్చిన సమయంలో బస్ స్టాప్ లో నిల్చోవడానికి స్థలంలో కూడా ఉండదు.బస్ స్టాప్ ఎక్కంగా ఆటోలు పార్కింగ్ చేసిన చూసి చూడనట్టు ఉంటున్న పోలీసులు.కావున ప్రత్యేకంగా కీసరలో ట్రాఫిక్ కానిస్టేబుల్ అయిన ఏర్పాటు చేస్తే బాగుంటుంది అని ప్రజలు పోలీసులను కోరుతున్నారు. కీసరలో ట్రాఫిక్ సమస్యకు అసలు కారణాలు : కీసరలో ట్రాఫిక్ సమస్యలు నిర్మూలించాలి అంటే కార్పొరేషన్ అధికారులు రోడ్డుపై ఉన్న షాప్స్ కి సరైన పార్కింగ్ ఉందా లేదా అని చూడాల్సిన బాధ్యత ఉంది.రోడ్డుపై షాప్స్ ముందు షేడ్స్,షాప్ బోర్డ్ ఏర్పాటు చేయడం వలన మరింత ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది.గ్రామ పంచాయతీ ఉన్న అలానే ట్రాఫిక్ సమస్య ఉంది,ఇటీవల మున్సిపాలిటీగా ఉండే మళ్ళీ ఇప్పుడు జీహెచ్ఎంసీ అయిన మారని కీసర ట్రాఫిక్ సమస్య.సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు అయిన కీసర పోలీసులు అయిన వాహనధరలకు ట్రాఫిక్ సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత ఉంది అని ప్రజలు కోరుతున్నారు.

## పేద కుటుంబానికి అండగా నిలిచిన ఇఎల్వి భాస్కర్ ఫౌండేషన్

- **రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన యువకుడికి అండగా**
- **కృత్రిమ కాలు అమర్చి మానవత్వాన్ని చాటుకున్న ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్**

**మునుగోడు, విశాలభారతి:** రోడ్డు ప్రమాదంలో నడవడికను దూరం చేసింది. అసలే రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబం ..నేనున్నానంటూ ముందుకు వచ్చిన ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆ యువకుడికి మళ్ళీ నడిచే ధైర్యాన్ని ఇచ్చింది.మునుగోడు మండలం కలవలపల్లికి చెందిన వంటేపాక గణేష్ వాటర్ ప్యూరిఫైయర్ టెక్నీషియన్ గా పని చేస్తూ, ముంబైలో కూలి పని చేసే తండ్రి దశరథకు చేదోడు వాదోడుగా ఉంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. నాలుగు నెలల క్రితం దేవరకొండలో పని ముగించుకుని తిరిగి వస్తుండగా, నల్గొండ సమీపంలో కారు ఢీకొట్టింది. ఆ ప్రమాదంలో గణేష్ కుడి కాలు కోల్పోయాడు. కాలు లేకపోతే పనికి వెళ్ళలేను.. పని చేయకపోతే ఇల్లు గడవదు అని కుమిలిపోతున్న గణేష్ గురించి తెలుసుకున్న ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అభయహస్తం అందించారు. అతనికి కృత్రిమ కాలును ఉచితంగా అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ మాట్లాడుతూ భవిష్యత్తులో గణేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. పేదరికంతో ఏ ఒక్కరూ విద్య ,వైద్యానికి, ఉపాధికి దూరం కాకూడదన్నదే తమ ఫౌండేషన్ లక్ష్యమని పేర్కొన్నారు.

## సివరేజ్ పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన



**రాజేంద్రనగర్,విశాలభారతి:** రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే తమ ప్రధాన లక్ష్యమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్పష్టం చేశారు. హైదర్‌గూడ డివిజన్‌లో ప్రజలను ఎన్నాళ్లుగానో ఇబ్బంది పెడుతున్న మురుగు సమస్యకు పరిష్కారంగా రూ.16 లక్షల వ్యయంతో చేపట్టనున్న సివరేజ్ పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్థానిక కార్పొరేటర్ సంగీతతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "అభివృద్ధి పనులు కాగితాలకే పరిమితం కాకుండా ప్రజలకు నిజంగా ఉపయోగపడేలా ఉండాలి. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి, ఎక్కడైనా నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవు" అంటూ అధికారులు, కాంట్రాక్టర్లకు స్పష్టమైన హెచ్చరిక చేశారు. డివిజన్‌లలో ప్రజలు ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యలే పెద్ద ఇబ్బందులకు దారితీస్తున్నాయని పేర్కొన్న ఆయన, "ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురండి. ప్రజా సమస్యల పరిష్కారంలో నేను ఎప్పుడూ ముందుంటాను" అంటూ ప్రజలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మహేష్, ప్రవీణ్ రెడ్డి, మహేందర్, మ్యాడం రమేష్, కొమురయ్య తదితరులు పాల్గొని అభివృద్ధి కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. స్థానికులు ఈ పనులతో తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## డిప్యూటీ సీఎం సభలో షాక్ సర్క్యూట్

**తప్పిన పెను ప్రమాదం**



**తెలంగాణ, విశాలభారతి:** జగిత్యాల జిల్లా ధర్మపురిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభలో షాక్ సర్క్యూట్ సంభవించింది. సభ కోసం ఏర్పాటు చేసిన స్పీకర్‌లో అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్ వచ్చి పొగలు వ్యాపించాయి. అధికారులు వెంటనే అప్రమత్తమై స్పీకర్‌ను తొలగించారు. సభ ప్రారంభం కాకముందే ఈ సంఘటన జరగడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదని, ఎవరికీ ఇబ్బంది కలగలేదని అధికారులు తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకుని, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రి పాల్గొన్నారు.

# కొమురం సూరు విగ్రహానికి భట్టి ఘన నివాళి

- ఆదివాసుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**ఆదిలాబాద్, విశాలభారతి:** ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం, గిరిజనుల ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన వీరుడు కొమురం సూరు త్యాగాలు చిరస్మరణీయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఉట్నూర్ మండలం కోలంగూడ గ్రామంలో పర్యటించిన ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి అడ్లూరు లక్ష్మణ్, స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి కొమురం సూరు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో అణచివేతకు వ్యతిరేకంగా కొమురం సూరు సాగించిన పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని స్పష్టం చేశారు. గిరిజనుల హక్కుల కోసం కొమురం సూరు సాగించిన పోరాటం ప్రతి తరానికి మార్గదర్శకమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గిరిజనులకు ఎన్నాళ్లుగానో పెండింగ్‌లో ఉన్నఅటవీ భూమి హక్కుల పట్టాల సమస్యను సమగ్రంగా పరిష్కరిస్తామని, అర్హులైన ప్రతి ఆదివాసీకి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా సౌర జల గిరి వికాసం పథకం ద్వారా గిరిజన భూములకు సాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని తెలిపారు. గిరిజనులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, ఆధునిక సాగు పద్ధతులు, అధిక ఆదాయం ఇచ్చే పంటలను అవలంబించి ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు .ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, పీఓ యువరాజ్ మర్మాట్, స్థానిక ప్రజా ప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ఆదివాసీలు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**ఏఈఓ నల్ల భాస్కర్**



**దేవరుప్పుల, విశాలభారతి:** మండలంలోని రైతుల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని, పెద్దమడూరు క్లస్టర్ ఏఈఓ నల్ల భాస్కర్ సూచించారు. బుధవారం దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామంలో రైతుల ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను రెండవ రోజు కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి అందే ఆర్థిక సహాయం సబ్సిడీలు తదితర ప్రయోజనాలు నేరుగా రైతుల ఖాతాల్లో జమ కావాలంటే, ఈ నమోదు ప్రక్రియ అత్యంత అవసరమని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతిరోజు ఒక గ్రామానికి వెళ్లి ఈ కార్యక్రమాన్ని ఇస్తున్నామని, వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ పానుగంటి గిరి మాట్లాడుతూ, ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్వర్డ్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి ప్రభుత్వ పథకాల లబ్ధిని పొందాలని కోరారు. తద్వారా వచ్చే ఆర్థిక సహాయాన్ని రైతులు తమ వ్యవసాయ పెట్టుబడులకు ఆసరాగా ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రగిరి సంపత్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బండ రాములు, నల్ల ఉమేష్, రైతులు విద్యాసాగర్ రెడ్డి, ఒర్రె సోమయ్య, కర్రె మల్లేష్, పెద్దగాని.శ్రీనివాస్, బుషిగంపుల మల్లయ్య,జీ వరలక్ష్మి, మరియు వార్డు సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రీన్ గ్రాడ్యుయేషన్ డే

- విద్యార్థుల చేతుల్లోనే పర్యావరణ భవిష్యత్తు
- ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య



**రాజేంద్రనగర్, విశాలభారతి:** రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వ్యవసాయ కళాశాలలో బుధవారం గ్రీన్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఈ రోజు మీరు నాటిన ప్రతి మొక్క ఒక చిన్న బిడ్డ లాంటిదే. ప్రేమతో, బాధ్యతతో వాటిని సంరక్షిస్తే అవే రేపటి సమాజానికి ఆక్సిజన్‌తో పాటు ఆశను అందిస్తాయి" అని హృదయాన్ని తాకేలా పేర్కొన్నారు. విద్యార్థులు నాటిన మొక్కలను నాలుగు సంవత్సరాల పాటు సంరక్షిస్తే, పట్టభద్రులయ్యే సమయంలో ఆ మొక్కతో కలిసి విద్యార్థి ఫోటోను గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ తో అందించే వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తామని తెలిపారు. ఇది విద్యార్థుల్లో పర్యావరణ బాధ్యతను పెంపొందించే గొప్ప ఆలోచనగా ఆయన అభివర్ణించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జి ఈ సిహెచ్ విద్యాసాగర్, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. గోవర్ధన్ పాల్గొని ఉపకులపతి, ముఖ్య అతిథులతో కలిసి మొక్కలు నాటారు.ఈ గ్రీన్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు మరియు సుమారు 500 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తోకల శ్రీనివాస్ రెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు




**రాజేంద్రనగర్, విశాలభారతి:** రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా డివిజన్‌కు చెందిన ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రజా సేవ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత మరింత బలపడాలని, భగవంతుని చల్లని ఆశీస్సులు, దీవెనలతో జీవితంలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనసారా ఆకాంక్షించారు. కార్పొరేటర్ నాయకత్వంలో డివిజన్ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకున్నారు.

# విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపు

- కోహెడ నారాయణ కాలేజీలో రోడ్డు భద్రత మాసోత్సవాల అవగాహన సమావేశం

**విశాల భారతి, అబ్దుల్లాపూర్మెట్ :** రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా బుధవారం రోజు కోహెడ నారాయణ కాలేజీ నందు ఇంటర్ విద్యార్థులతో రోడ్డు భద్రతపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వనస్థలిపురం ఏసీపి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశంలో హయత్‌నగర్ పోలీస్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్, వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భూపతి గట్టుమల్లు, హయత్‌నగర్ ఎస్ఐలు, వనస్థలిపురం ట్రాఫిక్ ఎస్ఐ పాల్గొన్నారు. విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యత, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం, అతివేగం వల్ల కలిగే ప్రమాదాలు తదితర అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ.. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటిస్తూ ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు .ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.



# 747 భూమిపై 'సెటిల్మెంట్' దందా..?

- అంతా నా ఇష్టం.. నన్ను అడిగేది ఎవడురా?
- అన్న ప్రభుత్వ ఉద్యోగి అహంకారం
- ప్రభుత్వ భూమికి కొన్ని కోట్ల మోసం.
- 70 మందిని బాండు పేపర్లతో బురిడీ కొట్టించిన భూదందా బట్టబయలు

**కురవి విశాలభారతి:**



"అంతా నా ఇష్టం.. నన్ను అడిగేది ఎవడురా?" అన్న ప్రభుత్వ ఉద్యోగి అహంకారం నేడు రెవిన్యూ అధికారుల కొలతతో బట్టబయలైంది. మహబూబాబాద్ జిల్లా కురవి మేజర్ గ్రామ పంచాయతీ రెవిన్యూ పరిధిలో, శ్రీ వీరభద్ర స్వామి ఆలయం పక్కన ఉన్న కోట్ల విలువైన సర్వే నెంబర్ 747 ప్రభుత్వ భూమి చుట్టూ పెనుభూతంలా మారిన భూదందా వ్యవహారం జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. రెవిన్యూ శాఖలో పనిచేస్తున్న ఓ ప్రభుత్వ ఉద్యోగి తన పదవి, అధికారాన్ని అడ్డంపెట్టుకొని, గత ఐదేళ్లుగా ప్రభుత్వ భూమిని నిబంధనలకు విరుద్ధంగా కబ్జా చేసి, అక్రమ ప్లాట్లుగా విభజించి, ఒక్కో ప్లాటును ముగ్గురికి అమ్ముతూ దాదాపు 15 మంది అమాయకులను మోసం చేసినట్లు అధికారిక విచారణలో వెలుగులోకి వచ్చిందని, ఇప్పటికే 747 భూమిలో సుమారు 70 మంది కొనుగోలు దారులు ఉన్నట్లు తెలుస్తుంది.

**రూ.3 లక్షల చొప్పున కోట్లు కుచ్చుటోపీ**

అసలు యజమానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు లేకుండా, కుటుంబ సభ్యుల అనుమతులు లేకుండా, కేవలం నకిలీ పత్రాలు, ఫోర్జరీ సంతకాలు, బాండు పేపర్లతో భూమి విక్రయాలు జరిపినట్లు అధికారులు గుర్తించారని తెలుస్తుంది. ప్రతి బాధితుడి నుంచి సుమారు రూ.3 లక్షల నుంచి రూ.3.50 లక్షల వరకు వసూలు చేసి మొత్తం కొన్ని కోట్లకు పైగా అక్రమంగా దండుకున్నట్లు సమాచారం. ప్రభుత్వ భూమి అమ్మకూడదు" అన్న చట్టం తెలిసినా అదే శాఖలో పనిచేస్తూ నిబంధనల ఉల్లంఘన ప్రభుత్వ భూమిని అమ్మకూడదు, కొనకూడదు అన్న నిబంధనలు తెలిసినా, అదే రెవిన్యూ శాఖలో ఉద్యోగిగా ఉంటూ, గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా, రిజిస్ట్రేషన్ చేయకుండా, యజమాని సంతకం ఫోర్జరీ చేసి తన బొటనవేలి ముద్ర, ఉద్యోగి సంతకం పెట్టి బాండు పేపర్లతో ప్లాట్లు విక్రయించినట్లు సమాచారం.

**బోర్డు పెట్టినా దందా ఆగలేదు**

బాధితుడి ధైర్యంతో బయటపడిన గుట్టు సర్వే నెం.747 భూమి ప్రభుత్వ భూమి అని ఎవ్వరూ అమ్మకూడదని రెవిన్యూ శాఖ అధికారికంగా బోర్డు ఏర్పాటు చేసినా, దందా ఆగలేదు. ఏళ్ల తరబడి ప్లాటు చూపించకపోవడంతో అనుమానం వచ్చిన చంద్యా తండా గిరిజన బాధితుడు గట్టిగా నిలదీయడంతో అసలు వ్యవహారం బయటపడింది.

**కలెక్టర్‌కు ఫిర్యాదు.., పోలీస్ కేసు నమోదు.**

సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దద్దరిల్లిన




రెవిన్యూ శాఖ బాధితుడు జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్, ఎస్టీ సెల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు, కురవి పోలీస్ స్టేషన్‌లో మోసం కేసు నమోదు చేయించాడు. సోషల్ మీడియాలో పోస్టులతో వ్యవహారం వైరల్ కావడంతో, నిజాయితీగల విలేకర్లు కథనాలు ప్రచురించారు.

**నిజాయితీ నిరూపించకుండా.. పత్రికలకే నోటీసులు..?.**

పత్రిక స్వేచ్ఛపై దాడా అనే విమర్శలు తనపై ఆరోపణలకు సమాధానం చెప్పకుండా, "నేను ప్రభుత్వ ఉద్యోగిని.. నన్నెవరూ ఏమి చేయలేరు" అన్న అహంకారంతో విలేకర్లకు నోటీసులు జారీ చేయడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. దీంతో పత్రికలు మరింత ఘాటైన కథనాలతో బాగోతాన్ని బయటపెట్టాయి. అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా.., బాధితులకు బిఎస్పీ మద్దతు మోసపోయిన బాధితుడు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నాకు దిగగా, బిఎస్పీ పార్టీ బాధితుడికి అండగా నిలిచింది.

**సర్వేలో షాక్.. 70 మంది బాధితులు ముందుకు..**

747 భూమి ఇంతమందికి ఎలా అమ్మారు..అనే ప్రశ్నలు ప్రజల్లో రేకెత్తిస్తున్నాయి? కలెక్టర్ ఆదేశాలతో నిర్వహించిన సర్వేలో, రెండు గుంటల భూమి నుంచి 15 మంది కొనుగోలుదారులు బయటపడటంతో అధికారులు అవాక్కయ్యారు. అలాగే 747లో మొత్తం సుమారు 70 మంది కొనుగోలు చేసినట్లు అధికారుల వర్గాల ద్వారా తెలిసింది.

**ఓ తహసీల్దార్ సెటిల్మెంట్ దూకుడు..?.**

ఈ దశలోనే వ్యవహారం మరో మలుపు తిరిగింది. తోటి ఉద్యోగిని కాపాడే ప్రయత్నమా..? జిల్లాలోని ఓ తహసీల్దార్ మధ్యవర్తిగా వ్యవహరిస్తూ 'సెటిల్మెంట్'కు ప్రయత్నిస్తున్నాడన్న ప్రచారం స్థానికంగా జోరుగా సాగుతోంది. తోటి ఉద్యోగిని కాపాడేందుకు రెవిన్యూ అధికారులు చేతులు కలిపారా..? అన్న అనుమానాలు బలపడుతున్నాయి. సర్వే నెం.747 భూమి ప్రభుత్వ భూమా..? కాదా..? నివేదిక ఇవ్వడంలో జాప్యం ఎందుకు..? ఎవరిని రక్షించేందుకు సెటిల్మెంట్ ప్రయత్నాలు..?బాధితులకు డబ్బులు తిరిగి చెల్లిస్తారా..?బాధితులు ముందుకు రాకుంటే మరిన్ని నష్టాలా..? న్యాయం జరుగుతుందా..? లేక 'సెటిల్మెంట్'తో వ్యవహారం ముడిపెట్టబడుతుందా..? జిల్లా యంత్రాంగం సమాధానం చెప్పాల్సిన సమయం ఎంతైనా ఉందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# సమస్యల పరిష్కారమే సీపీఎం ధ్యేయం



- మున్సిపల్ ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలి
- డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి పిలుపు
- ప్రజల పక్షాన నికరంగా పోరాటం చేస్తున్నది సీపీఎం మాత్రమే
- పట్టణాభివృద్ధి కోసం ప్రణాళికాబద్ధమైన కార్యాచరణ అవసరం
- మున్సిపల్ కౌన్సిల్‌లో ప్రశ్నించే గొంతు కావాలి

**సత్తుపల్లి, విశాలభారతి:**

స్థానిక సీపీఎం సత్తుపల్లి డివిజన్ కమిటీ సమావేశం జాజిరి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన నికరంగా పోరాటం నిర్వహిస్తున్న సీపీఎం పార్టీ అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సత్తుపల్లి-కల్లూరు పట్టణాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన రోడ్ల దుస్థితి, ఇళ్ల కొరత, ఇళ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే పట్టణ అభివృద్ధి ప్రణాళికాబద్ధంగా జరగాలని, నిరుద్యోగ సమస్యకు పరిష్కారంగా పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. పట్టణ సుందరీకరణకు ప్రత్యేక ప్రణాళికలు అవసరమని పేర్కొన్నారు. సత్తుపల్లి ఏర్పడినప్పటి నుంచి పట్టణ స్థాయి అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదని, పట్టణం అభివృద్ధి చెందితేనే మొత్తం సత్తుపల్లి అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. అందుకోసం ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సీపీఎం పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపిస్తే, మున్సిపల్ కౌన్సిల్‌లో ప్రజల తరఫున ప్రశ్నించే బలమైన గొంతు ఏర్పడుతుందని తెలిపారు. మున్సిపల్ వేదికగా ప్రజా సమస్యలను లేవనెత్తి, వాటి పరిష్కారం కోసం కృషి చేసిన చరిత్ర సీపీఎంకు ఉందని గుర్తుచేశారు. నీతి, నిజాయితీ, విలువలకు కట్టుబడి పనిచేసే సీపీఎం అభ్యర్థులను ప్రజలు ఆదరించి అత్యధిక ఓట్లతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, చలమాల విఠల్‌రావు, డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు, అయినాల రామలింగేశ్వరరావు, తన్నీరు కృష్ణార్జునరావు, మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, పెనుబల్లి మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, కల్లూరు మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, వేంసూర్ మండల కార్యదర్శి అరవపల్లి జగన్మోహన్‌రావు, డివిజన్ కమిటీ సభ్యులు నల్లబోతు మోహన్‌రావు, పాకలపాటి ఝాన్సీ, శీలం కరణ్, మిట్టపల్లి నాగమణి, దోమతోట్టి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా ప్రియదర్శిని స్కూల్‌కు రన్నరప్ అవార్డు




**పాల్వంచ విశాల భారతి:** కేఎల్ఆర్ న్యూ ఇందిరా ప్రియదర్శిని పాఠశాల పర్యావరణ పరిరక్షణలో తనదైన ముద్ర వేస్తూ 2026 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మకమైన వావ్ రన్నరప్ అవార్డును దక్కించుకుంది. ఈ విశేష గుర్తింపు ఈశ్రీ ఫౌండేషన్ తో పాటు ఐటీసీ సీఎస్ఆర్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో లభించింది. ఎస్ఎస్సీ విభాగంలో పొడి వ్యర్థాల సేకరణను సమర్థవంతంగా నిర్వహించినందుకు గాను ఈ పాఠశాలను ఎంపిక చేశారు. విద్యార్థులలో వ్యర్థాల వేర్పాటు పట్ల అవగాహన కల్పించడంలో పాఠశాల యాజమాన్యం చూపిన చొరవ సత్ఫలితాలను ఇచ్చింది. ఈ క్రమంలోనే పర్యావరణ స్థిరత్వానికి తోడ్పడేలా విద్యార్థుల ప్రవర్తనలో వచ్చిన మార్పులు ఈ విజయంలో కీలక పాత్ర పోషించాయి. హైదరాబాద్ లోని రవీంద్రభారతి వేదికగా జనవరి 21న జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. పర్యావరణ హిత కార్యక్రమాల్లో పాల్గొన్న విజేతలను ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ వేడుకలో కేఎల్ఆర్ విద్యాసంస్థల సెక్రటరీ కె.సిద్ధార్థ రెడ్డితో పాటు ప్రిన్సిపాల్ సుమతి స్వయంగా పాల్గొని పురస్కారాన్ని అందుకున్నారు. నెట్ జీరో లక్ష్యాలను చేరుకోవడంలో అలాగే స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా పాఠశాల చేస్తున్న కృషి ఎంతో గొప్పదని చైర్ పర్సన్ కె. నాగమణి ప్రశంసించారు. ఈ గొప్ప గుర్తింపు పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో కూడా ప్రకృతి పరిరక్షణ ధ్యేయంగా మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పాఠశాల బృందం ధీమా వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో కూడా పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.

# ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్‌గా సుదర్శన్ నియామకం




**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలో భాగంగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ నూతన కమిషనర్ గా వై. సుదర్శన్ నియామకం అయ్యారని అధికారులు వెల్లడించారు. కాగా ఇప్పటివరకు ఆయన దేవరకొండ మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. కాగా ఇప్పటివరకు ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించిన సత్యనారాయణ రెడ్డి పదోన్నతిపై జిహెచ్ఎంసి కమిషనర్ గా బదిలీ అయినట్లు అధికారులు వెల్లడించారు.

# డిప్యూటీ కమిషనర్ శైలజకి ఉత్తమ పురస్కారం



**బోడుప్పల్ విశాలభారతి:** తడి పొడి చెత్త నిర్వహణ పై గత కార్పొరేషన్ పీర్జాది గూడా ప్రస్తుత బోడుప్పల్ సర్కిల్ లో ఉత్తమముగా నిర్వహించినందుకు నేడు రవీంద్ర భారతిలో " వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వెస్ట్"(వావ్) సంస్థ వారు నిర్వహించిన కార్యక్రమములో ముఖ్య అతిథి గౌరవ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మగారి చేతుల మీదుగా బోడుప్పల్ డిప్యూటీ కమీషనర్ ఎ. శైలజా ఉత్తమ పురస్కారం అందుకున్నారు.

# మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా మహమ్మద్ జాకీర్ అహ్మద్



**మొయినాబాద్, విశాలభారతి:** మొయినాబాద్ మున్సిపాలిటీ నూతన మున్సిపల్ కమిషనర్‌గా మహమ్మద్ జాకీర్ అహ్మద్ బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిన్నటి వరకు వికారాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించినట్లు తెలిపారు. మునుపటి మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్ బైంసాకు బదిలీ అయ్యారని పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ జాకీర్ అహ్మద్‌కు స్థానిక ప్రజలు, అధికారులు స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ సమన్వయంతో పనిచేస్తానని నూతన కమిషనర్ తెలిపారు.

# విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహణ



**విశాలభారతి, అంతర్గం:** బుధవారం జిల్లా పరిషత్ హై స్కూల్ లో అంతర్గం పాఠశాల లో 2025,2026 విద్య సంవత్సరంనికి పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మండల స్థాయిలో సాంఘిక శాస్త్రం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీలలో లింగాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు టి. జాశ్వంత్ 53 మార్కులతో కే. రేవంత్ 47 మార్కులతో ప్రథమ ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను పోటీలను సిద్ధం చేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పాఠశాల ప్రిన్సిపాల్ పి. సదానందం అభినందించారు. విద్యార్థులు ఇదే విధంగా జిల్లా స్థాయి పోటీల్లో కూడా ముందంజలో నిలవాలని విద్యార్థులకు శుభాశీస్సులు అందించారు.

# నక్క యాదయ్య భౌతిక దేహానికి నివాళులు

**కుటుంబానికి ఆర్థిక సహాయం రూ.10.000.. సర్పంచ్ ఉజ్జిని ఉష అనిల్ రావు**



**మునుగోడు, విశాలభారతి:** గుండ్రపల్లి గ్రామానికి చెందిన నక్క యాదయ్య మృత్తి చెందడంతో ఆయన కుటుంబాన్ని గుండ్రపల్లి గ్రామ సర్పంచ్ ఉజ్జిని ఉష అనిల్ రావు పరామర్శించారు బుధవారం మృత్తిని కుమార్తెలకు రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు ఈ కష్టకాలంలో ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

విశాల భారతి





# సూపర్‌స్టార్‌స్‌తో అవకాశాలు

తన కెరీర్‌లోనే ఇద్దరు టాప్ సూపర్‌స్టార్‌స్‌తో కలిసి నటించే అవకాశం రావడంతో హీరోయిన్ నిధి అగర్వాల్ మంచి జోష్‌లో ఉన్నారు. గతేడాది పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ సరసన హరిహర వీరమల్లు సినిమాలో నటించిన నిధి, ఈ సంక్రాంతికి పాన్ ఇండియా సూపర్‌స్టార్ ప్రభాస్‌తో కలిసి ది రాజా సాబ్ చిత్రంలో కనిపించారు. ఈ రెండు సినిమాల బాక్సాఫీస్ ఫలితాలు ఎలా ఉన్నా.. తన కెరీర్‌కు మాత్రం ఎలాంటి ఇబ్బంది లేదని నిధి స్పష్టంగా చెబుతున్నారు. పవన్ కళ్యాణ్ సరసన హరిహర వీరమల్లు సినిమాలో అవకాశం రావడం ఆమె కెరీర్‌కు కీలక మలుపుగా మారింది.పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో బిజీ కావడం, ఇతర కారణాల వల్ల హరిహర వీరమల్లు షూటింగ్ ఆలస్యం అయ్యింది. అయినప్పటికీ పవన్ కళ్యాణ్ ఎంతో శ్రమించి సినిమాను పూర్తి చేయగా, ప్రమోషన్ల బాధ్యతను ఎక్కువగా నిధి అగర్వాల్‌నే మోసినట్లు టాలీవుడ్‌లో చర్చ జరిగింది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ నుంచి ఆమెకు ప్రశంసలు కూడా దక్కాయి.ఆ తర్వాత ప్రభాస్‌తో కలిసి నటించిన ది రాజా సాబ్ మూవీ విడుదలైంది. ఈ రెండు సినిమాలు ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ విజయాలు సాధించకపోయినా.. నిధి అగర్వాల్ అందం, నటనకు మాత్రం మంచి మార్కులు పడ్డాయి. ది రాజా సాబ్ ప్రమోషన్ల సమయంలో హైదరాబాద్‌లోని ఓ మాల్‌లో జరిగిన ఈవెంట్‌లో నిధి అగర్వాల్‌కు చేదు అనుభవం ఎదురైంది. అభిమానులు ఆమెను చుట్టుముట్టి అసభ్యంగా ప్రవర్తించడం తీవ్ర వివాదానికి దారి తీసింది. భద్రతా సిబ్బంది జోక్యంతో ఆమెను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.